# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 93, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం -18 - జూన్ - 2025


## 'పథకాలపై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు'



- ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శలు గుప్పించారు.
- ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని బుగ్గన విమర్శించారు. మిగతా 2లో

## ఆనాడు ఆదిలాబాద్ జిల్లాలో ఆ కార్యక్రమం ప్రారంభించా'

**విశాఖ ఆర్కే బీచ్‌లో సీఎం చంద్రబాబు**

**యోగా దినోత్సవానికి 5 లక్షల మంది హాజరవుతారు.**

ఏపీ సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం

అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గా రూపాంతరం చెందిందని సీఎం పేర్కొన్నారు.

ఈ క్రమంలో అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాల్లో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది అన్నారు.

విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో యోగా డే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

తొలుత బీచ్ రోడ్డులో కాళీ మాత గుడి వద్దకు ఆయన చేరుకున్నారు.

అక్కడ నుంచి పార్కు హెూటల్ వరకూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు పరిశీలించారు.



ఏపీ సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో సరిగ్గా 25 సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అనే ఒక మారుమూల ప్రాంతంలో వెలుగు అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా 2లో

## జగన్‌కు దిక్కుతోచకే విమర్శలు



- తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికీ రూ.13 వేలు అందిస్తే జగన్‌రెడ్డికి దిక్కుతోచట్లేదని, ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.
- మచిలీపట్నంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబంలో ఒక్క విద్యార్థికే జగన్ సాయం చేశారని, కూటమి ప్రభుత్వం మాత్రం పిల్లలందరికీ అమలు చేస్తోందన్నారు. మిగతా 2లో

## ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తోంది

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది. దాడులు విరమించాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా రెండు దేశాలు పట్టువిడవట్లేదు.



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియా మళ్లీ రగులుతోంది. దాడులు విరమించాలని అంతర్జాతీయ సమాజం కోరుతున్నా రెండు దేశాలు పట్టువిడవట్లేదు.అటు కాల్పుల మిగతా 2లో

## ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా..

ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలూ ఓ ఒప్పందానికి రావాల్సిన అవసరముందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.



వాషింగ్టన్: ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలూ ఓ ఒప్పందానికి రావాల్సిన అవసరముందని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఇరాన్ దాడులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్.. సైరన్ల మోత

ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరింది.



టెహ్రాన్: ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరింది. ఇరానియన్ క్షిపణుల దాడితో ఇజ్రాయెల్ దద్దరిల్లిపోయింది. 'ఇరాన్ క్షిపణులు నిరంతరం దాడి చేస్తున్నాయి.. మిగతా 2లో

## కాంగ్రెస్‌వి బూటకపు మాటలు



- ⌘కులగణన ఏదో గొప్పగా చేశామని ఇది దేశానికి రోల్ మోడల్ అని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని తెలిపారు.
- ⌘కాంగ్రెస్ వాళ్ళు ఎన్నికల్లో చెప్పిందేమిటి ?చేసిందేమిటి అని ఆయన ప్రశ్నించారు.
- ⌘కులగణన తప్పుల తడకగా చేశారని .. అరవై శాతం జనాభా ఉన్న బీసీలకు మూడేనా మంత్రి పదవులు అని నిలదీశారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కులగణన ఏదో గొప్పగా చేశామని ఇది దేశానికి రోల్ మోడల్ అని మిగతా 2లో

## ప్రభుత్వ బడుల్లో టెక్ కోర్సులు

బాలికల అక్షరాస్యత పెంపునకూ కృషి

సర్కార్ బడుల్లో ఆధునిక విద్యాబోధనకు ఆరు ప్రముఖ ఎన్‌జీవోలతో తెలంగాణ సర్కార్ ఒప్పందం

సర్కార్ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధనే లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎన్జీవోలతో విద్యాశాఖ ఎంవోయూలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది.

జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు.

నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ అధికారులు ఎంవోయూలు కుదుర్చుకున్నారు.

ఎక్‌స్టెప్ ఫౌండేషన్ 540 పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పని చేస్తుంది.

33 జిల్లాల పరిధిలో 5వేలకుపైగా పైగా ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరిస్తుంది.

**ఆరు సంస్థలతో సర్కారు అవగాహన ఒప్పందాలు**

**సీఎం రేవంత్ సమక్షంలో ఎంవోయూలు**

**ఏఐ, కంప్యూటేషనల్ థింకింగ్, కోడింగ్‌తోపాటు జేఈఈ, నీట్ శిక్షణ**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. మిగతా 2లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు



- ❄బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయింది.
- ❄కౌశిక్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది సుబేదారీ పీఎస్‌లో తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.
- ❄గతంలో క్వారీ యజమాని మనోజ్‌ను కౌశిక్‌రెడ్డి బెదిరించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురు అయింది. కౌశిక్ రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను మిగతా 2లో

## పేరుకేమో పరామర్శ... చేసింది అరాచకం

**రైతు పరామర్శ ర్యాలీనా.. విధ్వంస ర్యాలీనా**

రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీయాలనే జగన్ కుట్రలుపొదిలి ఘటనపై మంత్రి పార్థసారథి ధ్వజం


శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని వైకాపా అధినేత జగన్ చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు.

పొదిలిలో ఇటీవల మహిళలు, పోలీసులపై వైకాపా కార్యకర్తల రాళ్ల దాడిపై జగన్ చేసిన పోస్టుల్ని చూస్తే ఇందులో కచ్చితంగా కుట్ర కోణం ఉందని తెలుస్తోందన్నారు.



అమరావతి: శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని వైకాపా అధినేత జగన్ చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు.పొదిలిలో ఇటీవల మహిళలు, పోలీసులపై వైకాపా కార్యకర్తల మిగతా 2లో

## 'జనగణన' నోటిఫికేషన్.. గెజిట్ విడుదల చేయనున్న కేంద్ర ప్రభుత్వం



2011 తర్వాత దేశంలో జనాభా లెక్కలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే

ఈ క్రమంలోనే ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నట్టు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలిపారు..

2011 తర్వాత దేశంలో జనాభా లెక్కలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం జారీ చేయనున్నట్టు మిగతా 2లో

## 'జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం'

**అక్రమాల్లో చంద్రబాబు పీహెచ్‌డీ**

చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు.

కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలు, మోసాలపై 'వెన్నుపోటు' పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు ఆవిష్కరించారు.



కన్న బాబురాజు, కంబాల జోగులు, అదీప్ రాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం: చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలు, మోసాలపై మిగతా 2లో

## ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తోంది

విరమణ ఒప్పందంపై చర్చలకూ నిరాకరిస్తున్నాయి. ఈ పరిణామాలపై తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ సంచలన ఆరోపణలు చేశారు. ఇరాన్ కు అమెరికా అధ్యక్షుడే ప్రధాన శత్రువని ఆరోపించారు. ఆయనను చంపాలని టెహ్రాన్ కోరుకుంటోందని అన్నారు.''ఇరాన్‌కు ట్రంపే నంబర్‌వన్ శత్రువు. అమెరికా అధ్యక్షుడు సమస్యను పరిష్కరించగల సమర్థ నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలోనూ ఆయన ఓ నకిలీ ఒప్పందాన్ని (ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందాన్ని ఉద్దేశిస్తూ) పక్కనబెట్టి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. అందుకోసం ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని టెహ్రాన్ చూస్తోంది" అని నెతన్యాహు ఆరోపించారు.ఇరాన్ ప్రపంచ దేశాలన్నింటికీ పెనుముప్పుగా మారుతోందని ఇజ్రాయెల్ ప్రధాని దుయ్యబట్టారు.

## ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా..

డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ఆ దిశగా తాను ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన మధ్యవర్తిత్వంలో ఎన్నో దేశాల మధ్య శాంతి నెలకొందని చెప్పిన ఆయన.. ఆ క్రెడిట్ మాత్రం తానెప్పుడూ తీసుకోలేదని అన్నారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. కేవలం తన వల్లనే నెల రోజుల క్రితం భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని మరోసారి గొప్పలు చెప్పుకొన్నారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలను భారత్ కొట్టిపారేసిన సంగతి తెలిసిందే.ప్రతి వివాదం తన వల్లే పరిష్కారమైందంటూ ప్రగల్భాలు పలికే ట్రంప్.. తాజాగా ఇజ్రాయెల్-ఇరాన్‌ల ఉద్రిక్తతలు తగ్గితే దాన్ని తన ఖాతాలోనే వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆత్మరక్షణకోసమే ఇజ్రాయెల్‌పై దాడులు చేశామని, ఆ దేశం సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా ప్రతిదాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించిన కొద్ది సేపటికే.. ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. అంతకు కొద్దిసేపటి ముందే ఇరాన్ హెచ్చరిస్తూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఇరాన్ దాడులతో దద్దరిల్లిన ఇజ్రాయెల్.. సైరన్ల మోత

జెరూసలేంలో హెచ్చరిక సైరన్లు ఏకధాటిగా వినిపించాయని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. దీనికి సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో కనిపించాయి.ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, జెరూసలేంలలో ఆకాశంలో లెక్కకుమించిన క్షిపణులు కనిపించాయి. వాటిలో కొన్నింటిని ఇజ్రాయెల్ వైమానిక రక్షణ వ్యవస్థ అడ్డుకున్నట్లు వీడియోలలో కనిపిస్తోంది. స్థానిక మీడియా నివేదికల ప్రకారం ఇజ్రాయెల్.. ఇరాన్‌పై ప్రతీకార వైమానిక దాడులను ప్రారంభించింది. నైరుతి ప్రాంతంలో వైమానిక రక్షణ వ్యవస్థలను యాక్టివ్ చేసింది. ఇరానియన్ క్షిపణులు ఇజ్రాయెల్‌లోని పలు ప్రదేశాలను తాకాయని సైన్యం తెలిపింది. ఇరాన్ దాడుల తర్వాత హైఫా నగరంలో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని ఆర్‌టీ ఇంటర్నేషనల్ పోస్ట్ చేసింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్‌వి బూటకపు మాటలు

కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్ళు ఎన్నికల్లో చెప్పిందేమిటి ?చేసిందేమిటి అని ఆయన ప్రశ్నించారు. కులగణన తప్పుల తడకగా చేశారని .. అరవై శాతం జనాభా ఉన్న బీసీలకు మూడేనా మంత్రి పదవులు అని నిలదీశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మంత్రివర్గ కూర్పులో ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్దత ఏదీ ? కీలక శాఖలు బీసీల దగ్గర ఎందుకు లేవు? ఏడాదికి రూ.20వేల కోట్లు బీసీ లకు బడ్జెట్ లో పెడతామని చెప్పి ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏ మొహం పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని మండిపడ్డారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి ? 42 శాతం సీట్లు బీసీలు ఎలాగైనా గెలుస్తారు.. మీరు ఇచ్చేది ఏమిటి అని నిలదీశారు.కేంద్రానికి బీసీ బిల్లును పంపించి చేతులు దులుపుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసినపుడు బీసీ బిల్లు చట్టబద్ధత గురించి ఎందుకు చర్చించ లేదని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలోని అన్ని కులాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇంకా ఎన్నాళ్లు బీసీలను మోసం చేస్తారని మండిపడ్డారు. ఏదో రైతుబంధు డబ్బులు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వచ్చే ఎన్నికల దాకా ఏ హామీలను పట్టించుకోరని తెలిపారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

హైకోర్టు కొట్టివేసింది సుబేదారీ పీఎస్‌లో తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతంలో క్వారీ యజమాని మనోజ్‌ను కౌశిక్‌రెడ్డి బెదిరించారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. కమలాపురం మండలం వంగపల్లిలో క్వారీ మనోజ్ నిర్వహిస్తున్నారు. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డిపై సుబేదారీ పీఎస్‌లో కేసు నమోదు అయింది.రూ.50 లక్షలు ఇవ్వాలంటూ కౌశిక్ రెడ్డి బెదిరించారని ఆమె పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే తనపై నమోదైనే కేసును కొట్టి వేయాలని ఏప్రిల్ నెలలో కౌశిక్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు తన పిటిషన్‌ను కొట్టివేసింది. కాగా, ఇదే కేసులో కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై గతంలో హైకోర్టు స్టే ఇచ్చింది. దర్యాప్తునకు సహకరించాలని ధర్మాసనం ఆదేశాలిచ్చింది. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది నాడు కోర్టులో వాదనలు వినిపించారు.

## 'జనగణన' నోటిఫికేషన్.. గెజిట్ విడుదల చేయనున్న కేంద్ర ప్రభుత్వం

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.జనాభా లెక్కల సన్నాహాలపై సమీక్షించేందుకు కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సహా ఇతర అధికారులతో అమిత్ షా ఆదివారం భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. గెజిట్ రిలీజైన అనంతరం జనాభా లెక్కల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమవుతుంది.జనగణన రెండు దశల్లో జరగనున్నట్టు ఇప్పటికే కేంద్ర స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొండ ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 1 నుంచి ప్రారంభం కానుండగా, దేశంలోని మిగతా ప్రాంతాల్లో 2027 మార్చి నుంచి ప్రారంభం అవుతుంది. దీనితో పాటే కులగణన కూడా జరగనుంది. ఇంటింటికీ సర్వే నిర్వహించడానికి 34 లక్షల మంది సర్వేయర్లు, సూపర్‌వైజర్లను నియమించింది. వారు క్షేత్రస్థాయి నుంచి డేటాను సేకరిస్తారు. అలాగే లక్షా 30 వేల మంది జనాభా లెక్కల అధికారులను నియమిస్తారు. ఈ ఉద్యోగులందరూ జనాభా లెక్కల కోసం క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేసి డేటాను సిద్ధం చేస్తారు. కాగా, ఇవి 16వ జనాభా లెక్కలు కావడం గమనార్హం

## 'పథకాలపై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు'

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ..ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని బుగ్గన విమర్శించారు. పథకాల అమలు పై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. హామీలపై నిలదీస్తే తోక కట్ చేస్తామంటున్నారు. అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి బుగ్గన మండిపడ్డారు.సంపద సృష్టిస్తామని హామీలు ఇచ్చి, 30 శాతం అప్పులు పెంచారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని అంటున్నారు. కానీ.. రాష్ట్రం(%ూఅఎస్త్రతీఖు ాతీఖుఎవంష్ట్ర%)లో ఉచిత బస్సు ప్రయాణం, రైతుబంధు, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.1500 హామీలు ఏమయ్యాయని బుగ్గన ప్రశ్నించారు. అమలు చేయాలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే, రాష్ట్రంలో మద్యం తప్ప, ఏ వ్యాపారం సాగడం లేదని మాజీ మంత్రి బుగ్గన ఆరోపించారు. జీఎస్టీ వసూళ్లలో 24 శాతం ఆదాయం తగ్గిందని ఆయన విమర్శించారు.

## జగన్‌కు దిక్కుతోచకే విమర్శలు

తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికీ రూ.13 వేలు అందిస్తే జగన్‌రెడ్డికి దిక్కుతోచట్లేదని, ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. మచిలీపట్నంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుటుంబంలో ఒక్క విద్యార్థికే జగన్ సాయం చేశారని, కూటమి ప్రభుత్వం మాత్రం పిల్లలందరికీ అమలు చేస్తోందన్నారు. రూ.15 వేలలో రూ.2 వేలు జేబులో వేసుకుంటున్నారని వైసీపీ నాయకులు విమర్శించడం హాస్యాస్పదమని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.2 వేలు కట్ చేసి పాఠశాల అభివృద్ధికి వాడారని, ఇప్పుడు కూడా అదే జరిగిందని తెలిపారు. నాడు మిగిల్చిన రూ.2 వేలు జగన్ జేబులోకి వెళ్లాయా అని ప్రశ్నించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో టెక్ కోర్సులు

జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు.నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు నర్సింహారెడ్డి, త్వరలో పాఠశాల విద్యా సంచాలకుడిగా బాధ్యతలు చేపట్టనున్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.సర్కారు బడుల్లో అత్యాధునిక బోధన సేవలను ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు ప్రముఖ సంస్థలతో ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ అధికారులు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. దీంతో పాఠశాలల్లో ఆధునిక బోధన సదుపాయాలు అందనున్నాయని ప్రభుత్వం తెలిపింది. ప్రముఖ వాణిజ్యవేత్త నందన్ నీలేకని సారథ్యంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ సారథ్యంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్‌వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలతో ఈ ఒప్పందాలు జరిగాయి. ఎంవోయూ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు. ఎక్‌స్టెప్ ఫౌండేషన్ 540 పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై పని చేస్తుంది. 33 జిల్లాల పరిధిలో 5వేలకుపైగా పైగా ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరిస్తుంది. మూడు నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతోపాటు మ్యాథ్స్‌పై బేసిక్స్‌ను అందిస్తుంది. ఫిజిక్స్‌వాలా ఇంటర్మీడియట్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాలస్థాయి నుంచే పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్‌పై శిక్షణ ఇస్తుంది. ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పైజామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది. ఇంజనీరింగ్ ఫీజుల పెంపును వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రైవేటు కాలేజీల జమా ఖర్చుల ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అసలు ఇంజనీరింగ్ ఫీజులు పెంచాల్సిన అవసరం ఉందా? అని కూడా ఆయన అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారుపాఠశాలల నిర్వహణ, ఇంజనీరింగ్ కాలేజీల కౌన్సెలింగ్ షెడ్యూల్, టీచర్ల సమస్యలు, ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపు, గురుకుల హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా ఇంజనీరింగ్ ఫీజుల విషయమై సీఎం.. అధికారులను అనేక ప్రశ్నలు అడిగినట్టు తెలిసింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం.. ప్రైవేటు కాలేజీలపై గతంలో వేసిన టాస్క్‌ఫోర్స్ నివేదికలోని అంశాలేంటి? అని నిలదీశారు.ఫ్యాకల్టీ లేకపోవడం, ఇష్టానుసారం సీట్లు పెంచుకోవడం, అడ్డగోలుగా ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో తేలిందేంటని ప్రశ్నించారు. అయితే, అధికారులు ఇందుకు సంసిద్ధంగా లేకపోవడంతో సమాధానం చెప్పలేకపోయారు. దీంతో ముఖ్యమంత్రి వారిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సమీక్షకు వచ్చేటప్పుడు కనీసం అవసరమైన నివేదికలతో రావద్దా?'అంటూ ప్రశ్నించారు. ఫీజులకు, ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌కు లింక్ పెట్టడం సరికాదు.. కాలేజీలపై పూర్తి అధ్యయనం చేసిన తర్వాతే ఫీజుల వ్యవహారం చూద్దాం అని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు బిల్లులు విడుదల చేయలేదని యజమానులు తాళం వేయడంపై సీఎం సీరియస్‌గా స్పందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇంత జరుగుతుంటే కనీసం ప్రభుత్వం దృష్టికి ఎందుకు తేలేదని నిలదీశారు. విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్నారా? లేదా? అనే అనుమానం కలుగుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కూళ్ళు రీ ఓపెన్ అయిన తర్వాత ప్రభుత్వ స్కూళ్ళల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను అధికారులు వివరించలేకపోవడం కూడా సీఎంను ఆగ్రహానికి గురి చేసింది.బడిబాట కార్యక్రమం ఎక్కడా సజావుగా సాగడం లేదని, టీచర్లు దీన్ని సీరియస్‌గా తీసుకోలేదని, ఉన్నతాధికారులు కూడా పట్టించుకోలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలాచోట్ల పుస్తకాలు, దుస్తులు అందడం లేదని విమర్శలు వస్తున్నా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, దీనిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు ఇచ్చిన వివరణపై కూడా సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రైవేటు స్కూళ్ళల్లో 25 శాతం ఉచిత సీట్లు ఇచ్చే అంశంపై కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని సీఎం ప్రస్తావించారు. ఇరవై మందికన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాశాఖపై సీఎం శుక్రవారం నిర్వహించిన సమీక్షకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని సూచించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్మిడియట్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు.

## 'ఆనాడు ఆదిలాబాద్ జిల్లాలో ఆ కార్యక్రమం ప్రారంభించా'

గ్రామీణ ప్రాంత మహిళల భాగస్వామ్యంతో గ్రామాల ఆర్థికాభివృద్ధిని సాధించడమే ఆనాటి ప్రాజెక్టు లక్ష్యం. అది కాలక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గా రూపాంతరం చెందిందని సీఎం పేర్కొన్నారు.ఈ క్రమంలో అప్పటి నుంచి లక్షలాది గ్రామీణ మహిళల జీవితాలలో, వేలాది గ్రామాల్లో నిరంతరం అభివృద్ధి వెలుగులు నింపుతూ గ్రామీణ పేదరిక నిర్మూలనకు సెర్ప్ నిరంతరం కృషి చేస్తోంది అన్నారు. సెర్ప్ కార్యకలాపాలలో భాగస్వాములవుతూ.. నవసమాజ నిర్మాత లై గ్రామీణ పేదరిక నిర్మూలనను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకు వెళ్తున్న గ్రామీణ మహిళలకు.. వారిని ప్రగతి పథంలో నడిపిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలియజేశారు.విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో యోగా డే ఏర్పాట్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. తొలుత బీచ్ రోడ్డులో కాళీ మాత గుడి వద్దకు ఆయన చేరుకున్నారు.అక్కడ నుంచి పార్కు హోటల్ వరకూ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకున్నారు. యోగా ఏర్పాట్లకు సంబంధించి ఆయన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. బీచ్ రోడ్డు లేఅవుట్‌ను ఆయనకు అధికారులు వివరించారు. ఈ రోజు నుంచి మూడు రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో మాక్యోగా జరుగుతుందన్నారు. ఆ మాక్ యోగాలో పాల్గొన్న వారే ఇక్కడికి వస్తారని అధికారులు తెలిపారు. సీఎం వెంట మంత్రులు పొంగూరి నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, సీఎం విజయానంద్, స్పెషల్ సెక్రటరీ కృష్ణబాబు తదితరులు ఉన్నారు.'యోగా ఫర్ వన్ ఎర్త్- వన్ హెల్త్' నినాదంతో ఈ ఏడాది విశాఖలో యోగా దినోత్సవం నిర్వహించనున్నారు. విశాఖలో యోగా దినోత్సవాన్ని గ్లోబల్ ఈవెంట్‌గా నిర్వహించేలా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. యోగా దినోత్సవానికి 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్వయంగా సీఎం చంద్రబాబు రేపు విశాఖకు వెళ్లనున్నారు. ఇప్పటికే యోంగాధ్రకు సంబంధించి రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారు.పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధికంగా 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారు. 20లక్షల మంది యోగా సర్టిఫైడ్ ప్రాక్టీషనర్లను తయారు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. మొత్తంమీద యోగాంధ్ర నిర్వహణపై ఏపీ ప్రభుత్వం భారీ కసరత్తు చేస్తోంది. యోగా నిర్వహణలో రికార్డులను సృష్టించాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించింది.విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ రోజు విశాఖకు చేరుకున్నారు. ఆయనకు ఎంపీ సీఎం రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ నెల 21న విశాఖలో జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవ ఏర్పాట్ల పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న సమీక్షలో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు ఇప్పటికే లోకేష్ పిలుపునిచ్చారు. ఈ నెల 21 రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న యోగాంధ్రలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు.''చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవముంది. నిజం నిలకడ మీద తెలుస్తుంది. ఇప్పటికి మూడు సార్లు పిలిచారు.. 30 సార్లు పిలిచినా విచారణకు వస్తా. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందారు. ఇవాళ నన్ను ఏసీబీ విచారణకు పిలిచి మానసిక ఆనందం పొందుతున్నారు. అరెస్టు కూడా చేయొచ్చు. తెలంగాణ కోసం గతంలో జైలుకు వెళ్లొచ్చాం. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదు. ఒకసారి కాదు.. వంద సార్లయినా జైలుకు వెళ్తాం. కేసీఆర్ లక్షల సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు లేదు. మన ఇద్దరిపైనా ఏసీబీ కేసులు ఉన్నాయి. లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నారా?ఫార్ములా ఈ-రేసు వల్ల తెలంగాణ ఖ్యాతి పెరిగింది. మీ చర్యలతో రాష్ట్రం పరువు పోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి. రైతుబంధు ఎలక్షన్ బంధుగా మార్చారు. కాంగ్రెస్, భాజపా తోడు దొంగలే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.ఫార్ములా ఈ-రేసు కేసులో నేడు బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరుకాబోతున్నారు. ఈ క్రమంలోనే నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ తో భేటీ అయ్యారు.అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుంది. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను. 420 హామీలు, డిక్లరేషన్లపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటా. ఒకసారి కాదు.. వందసార్లు పిలిచినా విచారణకు వస్తా.. తప్పు చేయనప్పుడు భయం ఎందుకు ఉంటుంది. తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలి' అని కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు.'మా మీద కేసులు బనాయించి.. మమ్మల్ని ఇబ్బంది పెట్టినంతమాత్రాన భయపడుతామనుకుంటే.. అది మీ పిచ్చితనమే అవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో తగ్గేదే లేదు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం. కేసీఆర్, హరీష్ రావులను కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టారు. నన్ను మళ్లీ మళ్లీ ఏసీబీ విచారణకు పిలుస్తున్నారు. అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు. మాకు జైళ్లు, కేసులు కొత్త కాదు. గతంలో తెలంగాణ ఉద్యమంలో కూడా జైలుకు వెళ్లొచ్చాను. జైలుకు వెళ్లేందుకు నాకు భయం లేదు. అయినా సరే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం.స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందని సంకేతాలు వస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వకుండానే హడావిడిగా ఎన్నికలు నిర్వహించే కుట్ర చేస్తున్నారు. ఇదంతా రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా బీసీలు గమనించాలి. ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు."విచారణకు రమ్మని ఇప్పటికే మూడుసార్లు పిలిచారు.. ఇంకో 30 సార్లు పిలిచానా వస్తా. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో జైలుకు వెళ్లా.. ఇప్పుడు మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడను" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఫార్ములా వన్ రేసింగ్ లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే.

## పేరుకేమో పరామర్శ... చేసింది అరాచకం

రాళ్ల దాడిపై జగన్ చేసిన పోస్టుల్ని చూస్తే ఇందులో కచ్చితంగా కుట్ర కోణం ఉందని తెలుస్తోందన్నారు. జగన్ పొదిలికి వెళ్లింది పొగాకు రైతుల్ని పరామర్శించడానికా లేక విధ్వంసం సృష్టించడానికా అని ప్రశ్నించారు. మహిళలు, పోలీసుల మీద రాళ్లు వేయించడం, ర్యాలీలో 'ఎవరైనా రానీ.. తొక్కిపడేస్తాం' అని ప్లకార్డులు ప్రదర్శించడంలో మీ ఉద్దేశమేంటని నిలదీశారు. పొగాకు రైతుల పరామర్శకు వెళ్తే 'రైతులకు న్యాయం చేయాలి', 'పొగాకు రైతులను ఆదుకోవాలి' అనే ప్లకార్డులు ఉంటాయి గానీ 'తొక్కిపడేస్తాం' అని ప్లకార్డులు ప్రదర్శించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం మంత్రి విలేకర్లతో మాట్లాడారు. జగన్ ర్యాలీలో మహిళలు, పోలీసులపై జరిగిన రాళ్ల దాడి వీడియోను ప్రదర్శించారు.'పొదిలి ఘటనలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులపై గతంలోనే తీవ్రమైన కేసులున్నాయి. అయినా రైతులపై కేసులు పెట్టారంటూ జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. పోలీసుల అదుపులో ఉన్న రావూరి చిన్నవెంకటరాజులు మీద 2006లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. మరో నిందితుడు షేక్ మజ్నూపై జగన్ ప్రభుత్వంలోనే హత్యాయత్నం, దోపిడీ కేసులు పెట్టారు. వీరితోపాటు మరో 9 మందిపై కేసులు ఉన్నాయి' అని మంత్రి వివరించారు. '40 వేల మందిమి ఉన్నాం. వంద మంది పోలీసుల మీద దాడి చేస్తే వాళ్లు ఏమైపోతారు', 'పోలీసుల మీద ఎదురు తిరుగుతాం.. ఏదైనా చేసేస్తాం' అని జగన్ మాట్లాడుతున్నారు. ఇలాంటివి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. మీకు రైతు సమస్యలపై చిత్తశుద్ధే ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి. జగన్ అసెంబ్లీకి వచ్చిన ఒక్కసారీ పదవి ఇవ్వండని డిమాండ్ చేశారే తప్ప ప్రజా సమస్యలపై ప్రశ్నించారా?" అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ మీడియాలో డిబేట్ల పేరుతో మహిళల్ని అవమానించారంటూ పొదిలిలో మహిళలు నిరసన చేస్తుంటే వారిపై రాళ్లు, చెప్పులతో దాడి చేయిస్తారా? అని మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టేలా రాసుకొచ్చిన ప్లకార్డులను.. మహిళలు, పోలీసులపైకి వైసీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వుతున్న వీడియోలను ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్లిన జగన్.. తన వెంట వచ్చిన వారి వద్ద ఉన్న ప్లకార్డులను పరిశీలించారా? అని మంత్రి ప్రశ్నించారు.

## 'జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం'

'వెన్నుపోటు' పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు ఆవిష్కరించారు. కన్న బాబురాజు, కంబాల జోగులు, అదీప్ రాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ నేతలపై కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. ఏడాది కాలంలో లక్ష యాభై వేల కోట్ల అప్పు తప్ప చేసిందేమీ లేదు.. త్వరలో అక్రమ మైనింగ్‌పై కూడా పోరాటం చేస్తాం. వైఎస్ జగన్ చెప్పిన హామీలతో పాటు చెప్పని హామీలను కూడా అమలు చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తు చేశారు.కూటమి మోసాలపై వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ.. విశాఖపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ పుస్తకాన్ని ఎంపీ బాబురావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కేకే రాజు, వాసుపల్లి గణేష్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

అక్రమాల్లో చంద్రబాబు పీహెచ్‌డీ

పేద ప్రజలను మోసం చేయడం.. అక్రమాలు చేయడంలో చంద్రబాబు వేయి పీహెచ్‌డీలు చేశాడు. వైఎస్ జగన్ సంక్షేమ పాలనను ప్రజలు మర్చిపోలేకపోతున్నారు. మోసం పోయాం అని గ్రహించి ప్రజలు మళ్లీ జగన్‌ను గెలిపించాలని అనుకుంటున్నారు. జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం అని ప్రజలకు వివరించాలి.

హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు వైఫల్యం చెందారు. వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించారు. నాడు ఏడాదిలో జగన్ అన్ని పథకాలను అమలు చేశారు. జగన్ ఇచ్చిన మాట మీద నిలబడితే.. బాబు మోసం చేశాడు. ఎల్లో మీడియాలో ప్రతీ రోజూ అబద్దపు కథనాలు రాస్తున్నారు. హామీల గురించి ఎవరైనా మాట్లాడితే కేసులు పెడతామని లోకేష్ బెదిరిస్తున్నాడు.

అప్పులు చేయడం సంపద సృష్టించడమా?

గతంలో మూడు సార్లు సీఎంగా చేసిన బాబు ఎప్పుడూ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. ప్రజలను బాబు మరోసారి మోసం చేశాడు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం సరే.. మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆడ పిల్లలగా పుట్టడమే పాపమా అన్నట్టు ఉంది. ప్రభుత్వ దృష్టి అంతా అమరావతి అవినీతిపైనే ఉంది. ఏడాదిలో జగన్ 90 శాతం హామీలు అమలు చేశారు. బాబు చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది

చంద్రబాబు ఒక్కడే ఎప్పుడూ జగన్‌ను ఢీ కొట్టలేడు. పవన్, బీజేపీని కలుపుకొని బాబు గెలిచాడు. జగన్‌కు 40 శాతం ఓట్లు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం. లోకేష్ నాయకుడిగా ఎదగలేడు.. ఆయన నాయకత్వం ముందుకు సాగదు. సంపద సృష్టిస్తా అని అధికారంలోకి వచ్చి.. అప్పు చేసి తల్లికి వందనం ఇచ్చారు. అసెంబ్లీని రబ్బర్ స్టాంప్‌లా చేస్తున్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు అనంతరం జగన్ 30 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారు. జగన్ మచ్చ లేని నాయకుడు.. ఆయన ఏ తప్పు చేయలేదు. నాయకులు, అధికారుల తప్పిదం వలన ఓడిపోయాం. కూటమి పాలనలో తప్పులు చేసిన వారు ఎక్కడున్నా తీసుకొస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం పైసా సాయం చేయలేదని, కానీ ఏపీ అక్రమంగా చేపడుతున్న గోదావరి%-% బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు మాట సాయం, మూట సాయం అందిస్తోందని మండిపడ్డారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరిట ఏపీ చేస్తున్న జల దోపిడి %-% కాంగ్రెస్ మౌనం'అనే అంశంపై హరీశ్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.'రేవంత్ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని ఇరిటేట్ (అసహనానికి గురిచేయటం) చేయడం తప్ప ఇరిగేషన్‌పై దృష్టి పెట్టడం లేదు. బనకచర్ల లింక్ ద్వారా గోదావరి జలాలను ఏపీ అక్రమంగా తరలించుకుపోతున్నా ప్రతిపక్షాలపై కేసులు, విచారణలు, మంత్రివర్గ విస్తరణ అంటూ సీఎం దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నాడు. నీటిపారుదలపై అఖిలపక్ష సమావేశానికి ముందుకు రాకుండా తాము సన్నద్ధం కాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్తున్నాడు.బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేకున్నా కేంద్రం నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏపీకి వత్తాసు పలుకుతోంది.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు కలియుగ ప్రత్యక్ష దైవం సంతాన వరదుడు కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రదాత అయిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో షష్టి సందర్భంగా స్వామివారికి అభిషేకం విశేష పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉద్యోగుల అర్ధ నగ్నంగా వినూత్న నిరసన



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్): మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్ స్కోరింగ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం అర్ధ నగ్నంగా తమ నిరసన తెలిపారు సమాన పనికి సమాన వేతనంగా 26000 చెల్లించాలని ఉద్యోగుల జేఏసీ జిల్లా నాయకుడు సూరి డిమాండ్ చేశారు దీంతోపాటు పదవి విరమణ తర్వాత వచ్చే అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలన్నారు ఇప్పుడు ఇస్తున్న 13 ఏమాత్రం సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో 22వ తేదీ పూర్తిగా సమ్మెలో దిగుతామని హెచ్చరించారు.

## ఐఓసీ డిపోలో ఉచిత వైద్య శిబిరం



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని నక్కల దొడ్డి గ్రామంలో ఉన్న ఐఓసీ డిపోలో మంగళవారం ట్యాంకర్ డ్రైవర్లకు క్లీనర్లకు ఐఓసీ సీనియర్ డిపో మేనేజర్ హరీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో భాగంగా క్లీనర్లు డ్రైవర్లకు కంటి పరీక్షలను ఈసీజీ రక్తపరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు దాదాపు 176



మంది డ్రైవర్లు క్లీనర్లు ఈ వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలను చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో ఐఓసీ అధికారులు రాజేందర్ చరణ్ తేజ్ అమల్ మాలిక్ విష్ణు శ్రీ రాములు సునీత కిషోర్ ఐఓసీ ఉద్యోగుల కార్యదర్శి ఖలీల్ భాషా కృష్ణారావు దినేష్ లు , నారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు వారికి ఐఓసీ అధికార లుకృతజ్ఞతలు తెలిపారు.

### అర్హులైన వారందరికీ తల్లికి వందనం
## నగదును వేయాలి: ఎస్ఎఫ్ఐ




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్) : అర్హులైన వారందరికీ తల్లికి వందనాలు వారి అకౌంట్లో వేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం పట్టణంలో భాగ్యనగర్ 24 వార్డు సచివాలయం వద్ద వారు ధర్నా నిర్వహించారు అనంతరం సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

# ఎంఈఓ పై చర్యలు చేపట్టండి : బి సురేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్): ఎంఈఓ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం తో కుమ్మక్కై విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ )ని నిర్వీర్యం చేయడం జరుగుతున్నది. ఆర్.టి.ఈ చట్టం ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య, భాష్యం, నారాయణ, రోటరీ స్కూల్, రాఘవ, విశ్వ భారతి, మాంటిస్సోరి, సెయింట్ పీటర్ కార్పొరేట్, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ డబ్బులు ముందే చెల్లించాలని వేధించడం జరుగుతున్నది. విద్య హక్కు చట్టం (ఆర్ టి ఈ ) కేంద్ర ప్రభుత్వం 2009లో తెచ్చిన ఈ చట్టం ద్వారా ఎస్సీ, ,ఎస్టీ, ఓ బి సి, మైనార్టీల పేదలకు వారి పిల్లలకు ప్రతి స్కూలులో ఒకటవ తరగతిలో 25% సీట్లను ఉచితంగా కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలుపుతూ జీవోలు ఇస్తున్న అధికారులు స్కూళ్ల యాజమాన్య ఒత్తులకు, అవినీతికి లొంగిపోయి ఆర్టీఈ చట్టాన్ని అమలు పరచకుండా ఉండడం జరుగుతున్నది . భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఆర్టీఈ ద్వారా అడ్మిషన్ పొందిన వారితో ముందే 5000 రూపాయలు కట్టించుకొని రిసిప్ట్ కూడా ఇవ్వడం లేదు , రోటరీ స్కూల్ సిబ్బంది బిల్డింగ్ ఫీజు, అడ్మిషన్ ఫీజు కట్టాలని ఒత్తిడి



చేయడం జరుగుతున్నది. శ్రీ చైతన్య స్కూల్ వారు అడ్మిషన్ పొందిన వారిని ఇప్పటివరకు స్కూల్లో చేర్పించుకోకుండా తర్వాత చూస్తామని తెలుపుతూ నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఇంకా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు ప్రభుత్వంతో మాకు సంబంధం లేదని ముందే స్కూల్ ఫీజులు చెల్లించాలని, తాము చెప్పిన దగ్గరే పుస్తకాలు, స్కూల్ డ్రెస్సు, షూ కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం వారితో ఆర్టీఈ చట్టం గురించి తెలుపుతూ నిలదీస్తున్న వారి నుండి ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే తల్లిదండ్రులే ఫీజులు చెల్లిస్తామని వ్రాతపూర్వకంగా లెటర్లను రాయించుకోవడం జరుగుతున్నది. గతంలో అడ్మిషన్లు పొందిన వారిని మీ అడ్మిషన్లు రద్దు అయినాయని తెలుపుతూ రాఘవ స్కూల్ యాజమాన్యం డబ్బులు కట్టించుకోవడం జరిగినది. ఈ విధంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వారు ఆర్టీఈ చట్టాన్ని ఇంత విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తున్న ఎంఈఓ తనకు ఏమి పట్టలేదని విధంగా వ్యవహరించడం బాధ్యత రాహిత్యమని తెలుపుతూ తెలుపుతున్నాము. వీరి మీద ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు తీసుకునే విధంగా తెలుపుతూ కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ఆర్.టి.ఈ చట్టం ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఫీజులను తీసుకోకుండా వారికి ఇబ్బందులు లేకుండా, ఆర్టీఈ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం మీద ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ వారి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పై సమస్యల మీద గుంతకల్ ఆర్డీవో శ్రీనివాసులు కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. అందుకు ఆర్డిఓ మాట్లాడుతూ పై సమస్యల మీద ఎంఈఓ తో మాట్లాడి పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ డివిజన్ కమిటీ సభ్యులు జిల్లా, సత్తార్, రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు నాయకులు రాందాస్ భాష జానయ్య పేరెంట్స్ నాగార్జున, మనోహర్, వలి తదితరులు పాల్గొన్నారు.

## కనేకల్లులో విద్యుత్ అధిక వోల్టేజ్ తో భారీ నష్టం



కనేకల్, మండలం విలేఖరి - మాల్యం కిరణ్ కుమార్, జూన్ 18 (శుభోదయం న్యూస్) : కనేకల్లులో సోమవారం రాత్రి విద్యుత్ అధిక వోల్టేజ్ తో సోమవారం రాత్రి 11 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల మధ్యలో కణేకల్లు పట్టణంలోని ఇందిరమ్మ కాలని లో హై ఓల్టేజ్ కారణంగా భారీ ఎత్తున స్థానిక వాసుల గృహపకరణలు కాలి బూడిద పాలయ్యాయి.గత కొన్నాళ్లుగా విద్యుత్ శాఖ ఎల్ఏం కు హై,లో ఓల్టేజ్ సమస్య సరి చేయాలని వీధి వాసులు పిర్యాదు చేస్తున్న పట్టించుకోక ....నిన్న(సోమవారం) ఉదయం 10 గంటలకు కరెంట్ సప్లై ఆగిపోయింది.మధ్యాహ్నం 3 గంటల నుండి స్థానికులు ఎల్ ఏం పరశురాం కు విద్యుత్ శాఖ పిర్యాదుల నం: టోల్ ఫ్రీ 1912 కు ఫోన్లు చేయగా ....రాత్రి 9.30 గంటలకు ఎల్ ఏం వచ్చి...కాలని ప్రారంభంలో ఉన్న పిర్ల చావిడి వద్ద కాస్త కాలిన కండక్టర్ తీగను సరి చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించి పోయాడు.తర్వాత అర్ధరాత్రి నుండి ఒక్కసారిగా హై ఓల్టేజ్ తో ఈ దుర్ఘటన సంభవించిందని కాలని నివాసులు గృహోపకరణలు కోల్పోయిన బాధితులు వాపోతున్నారు. బాధితుల పేర్లు వారి గృహ వస్తువులు కాలి పోయిన వాటి విలువలు ఉన్నాయి.పోలీస్ కానిస్టేబుల్ ప్రసాద్:2 ఫ్యాన్లు,ఫ్రిజ్,వైరింగ్ రూ.42 వేలు డాక్టర్ నాయుమ్ బాషా:3 ఫ్యాన్,బల్బులు, ఇన్వయిటర్,ఫ్రిజ్ ,నీటి పంపింగ్ మోటార్ రూ. 1.90 లక్షలు కోడి గుడ్ల ఖాదర్ : రూ.25 వేల ఇన్విటెర్గ్రాస్ టైలర్ రూ.10 వేలు, వాల్ ఫ్యాన్ రూ.5 వేలుమెకానిక్ తిమ్మరాజు కొత్త ఫ్రిజ్ రూ.32 వేలు రెండు ఫ్యాన్లు రూ.10 వేలుకురుబ బస్వరాజు : ఫ్రిజ్ రూ.22 వేలు,ఫ్యాన్లు,బల్బులు రూ.11 వేలుకార్పెంటర్ బిలాల్ :ఇంటి వైరింగ్ మొత్తం బూడిద ,1టేబుల్,సిలింగ్ 1 ఫ్యాన్లు రూ.35 వేలుమరేంపల్లి జిలాన్:ఫ్రిజ్ రూ.26 వేలు,బల్బులు,ఫ్యాన్ లు రూ.6 వేలుమెకానిక్ మహమ్మద్ హనీఫ్ : రెండు ఫ్యాన్లు,ఫ్రిజ్ రూ.35 వేలువెల్డింగ్ మన్సూర్ : ఫ్రిజ్ ,బల్బులు,వైరింగ్,ఫ్యాన్లు రూ.55 వేలుడ్రైవర్ బషీర్ :ఫ్యాన్,ఫ్రిజ్:35 వేలుమరేంపల్లి శర్మస్ వలి :ఫ్రిజ్ ,వైరింగ్,2 ఫ్యాన్లు రూ.55 వేలుఎలిక్ట్రిషన్ ఇర్ఫాన్ :ఫ్రిజ్,నీటి పంపింగ్ మోటార్,రెండు ఫ్యాను రూ.45 వేలుమేస్త్రి హుస్సేన్ పీ.: సీలింగ్ ఫ్యాన్,ఫ్రిజ్ రూ.32 వేలుకార్పెంటర్ మన్సూర్ :ఫ్రిజ్, ఇన్వేటర్,నీటి పంపింగ్ మోటార్,రెండు ఫ్యాన్లు రూ.46 వేలువెల్డింగ్ శర్మస్: 2 ఫ్యాన్లు,ఫ్రిజ్,కూలర్ ,నీటి పంపింగ్ మోటార్ రూ.57 వేలుపింజరి డ్రైవర్ శర్మస్: ఫ్యాన్,బల్బులు రూ.6 వేలుబట్టల వ్యాపారి హుసైన్: రూ.1 లక్ష టీవీ,2 ఫ్యాన్ ,బల్బులు రూ:6 వేలుచీర్ల మహబూబ్ పిర:2 ఫ్యాన్లు,ఫ్రిజ్,వైరింగ్ రూ.70 వేలుమేస్త్రి బషీర్ :ఫ్యాన్ ఒకటి,ఫ్రిజ్,బల్బులు రూ.46 వేలువ్యవసాయ కూలీ : అమీనమ్మ : ఫ్రిజ్,వైరింగ్,ఫ్యాన్ రూ.39 వేలు

## మొబైల్ ఫోన్లు స్వాధీనం వ్యక్తిని అదుపులో తీసుకున్న జి ఆర్ పిపోలీసులు




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్) : గుంతకల్ జి ఆర్ పి పోలీసులు సోమవారం రాత్రి ప్రశాంతి ఎక్స్ప్రెస్ లో ఒక వ్యక్తి నుంచి 19 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు తనిఖీలలో భాగంగా వారు ప్రశాంతి ఎక్స్ప్రెస్ లో శుభంకర్అని వ్యక్తి నుండి 19 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు కాగా ఈ శుభంకర్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన వాడుగా గుర్తించారు అతడు కేపిఎన్ లేబుల్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడని అందులో పని చేసే ఉద్యోగులు మొబైల్ ఫోన్లు డిపాజిట్ చేసిన తర్వాత వాటిని తీసుకొని తను పారిపోయి వచ్చానని పోలీసులకు వివరించాడు దీంతోపాటు ఇతనిపై కర్ణాటక రాష్ట్రం టవకేరే పోలీస్ స్టేషన్ లో కూడా కేసు రిజిస్టర్ ఉన్న నేపథ్యంలో టవకేరే పోలీసులకు సమాచారం అందించగా కర్ణాటక పోలీసులకు శుభంకర అనే వ్యక్తిని 19 మొబైల్ ఫోన్లను కర్ణాటక పోలీసులకు అప్పచెప్పారు.

## లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఏ బి పాజిటివ్ రక్తదానం




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 18 (శుభోదయం న్యూస్) : లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ మంగళవారం హేమశ్రీ అనే మహిళకు ఏ బి పాజిటివ్ రక్తాన్ని అందించింది ఏపీ పాజిటివ్ రక్తదాత ఆనంద్ రాజును ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు రంజాన్ ఫోన్లో సంప్రదించారు దీంతో ఆయన గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశారు.

## గన్నవరం నియోజకవర్గంలో 1200 ఓటర్లు మించిన పోలింగ్ బూత్ లు పునర్ వ్యవస్థీకరించాలి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుగన్నవరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్యభారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సూచనలతో ఈరోజు ఉదయం గన్నవరం తహశీల్దారు కార్యాలయంలో గన్నవరం నియోజకవర్గ ఎ.ఇ.ఆర్.ఓ. మరియు మండల తహశీల్దారు కె.వి. శివయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి ఓటర్ల తాజా పరిస్థితి, పోలింగ్ బూత్ ల వివరాలను తెలియ జేశారు. ఈ సందర్భంగా కె.వి. శివయ్య మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో నేటికీ నాలుగు మండలాల్లో 2,79,994 మంది ఓటర్లుగా నమోదయ్యారని, విజయవాడ రూరల్ మండలంలో 89,315 మంది, గన్నవరం మండలంలో 74,678 మంది, బాపులపాడు మండలంలో 72,088 మంది, ఉంగుటూరు మండలంలో 43,913 మంది ఓటర్లుగా నమోదయ్యారని గత సాధారణ ఎన్నికల నాటికి నియోజకవర్గంలో 306 పోలింగ్ స్టేషన్లు వుండగా రాజకీయ పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు బాపులపాడు మండలం, కాకులపాడు గ్రామం నుంచి విడగొట్టి రంగయ్యప్పారావుపేట గ్రామానికి ప్రత్యేకంగా 240 నెంబరుతో కొత్తగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలియజేశారు. సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టి.డి.పి. పోల్ మేనేజ్ మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాకృష్ణారావు మాట్లాడుతూ నియోజక వర్గంలోని మొత్తం 4 మండలాల్లో ప్రస్తుతం వున్న 307 పోలింగ్ స్టేషన్లలో 41 పోలింగ్ బూత్లలో 1200 ఓటర్లు మించి



వున్నారని తాజాగా భారత ఎన్నికల సంఘం మార్గదర్శక సూత్రాల ప్రకారం వీటిని పునర్వ్యవస్థీకరించి రెండు పోలింగ్ స్టేషన్లుగా విడగొట్టి పోలింగ్ సమయంలో ఓటర్లు నిర్ణీత సమయానికే సక్రమంగా ఓట్లు వేసుకోవటానికి అవకాశం కల్పించాలని ఈ పోలింగ్ స్టేషన్ లలో గత సాధారణ ఎన్నికల్లో విపరీతమైన రద్దీవలన రాత్రి 8.00 గంటల వరకు పోలింగ్ జరిగిందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అట్లాగే విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో ప్రస్తుతం 886 ఓట్లతో వున్న పోలింగ్ బూత్ 51కి సంబంధించిన ఓటర్లు రైల్వే ట్రాక్ అవతలి వైపున ఎక్కువమంది ఉన్నందున అక్కడే ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బాపులపాడు మండలం, సింగన్నగూడెం గ్రామంలో 1,002 మంది ఓటర్లతో ప్రస్తుతం పోలింగ్ స్టేషన్ 184 గ్రామంలోని ఇరుకు గదిలో వున్న మండల పరిషత్ పాఠశాలలో వున్నదని దీనిని గ్రామంలోని ఇదే గ్రామంలో విశాలంగా అందరికీ అందుబాటులో వున్న ప్రభుత్వ కమ్యూనిటీ హాలులోకి మార్చాలని సమావేశం సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయాలను గన్నవరం నియోజకవర్గ ఎలక్ట్రో రూరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు వ్రాసిన విజ్ఞాపన పత్రాన్ని ఎ.ఇ.ఆర్.ఓ. కె.వి.శివయ్యకు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు చిమటా రవివర్మ (జనసేన), తంగిరాల శ్రీనివాసరావు (టి.డి.పి.), నాదెండ్ల మోహన్ (బి.జె.పి.), ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు కె. లక్ష్మీనాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

శుభోదయం
బుధవారం - 18 - జూన్- 2025

# ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల హామీల అమలు : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : తల్లికి వందనం పై విష ప్రచారం దారుణంఎన్నికల హామీలను ప్రాధాన్యత క్రమంలో తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్కూళ్లు తెరిచే నాటికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూలు బ్యాగులు అందజేయడంతో పాటు తల్లికి వందనం పథకం అమలు చేసి తల్లుల ఖాతాలో నిధులు జమ చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నప్పటికీ వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేసిన ఘనత దేశంలోనే తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఒకటో తరగతి విద్యార్థి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఈ పథకాన్ని అందిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.8,700 కోట్లు కేటాయించినట్లు యార్లగడ్డ తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా అందరికీ అమ్మవొడి పథకాన్ని అందిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికి ఒక విద్యార్థికి ఇస్తూ కేవలం 42 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే ఈ పథకాన్ని అందించారని, ఈ విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేశారని విమర్శించారు. తల్లికి చెల్లికి గౌరవం ఇవ్వలేని వ్యక్తి తల్లికి వందనం కార్యక్రమం పై అవాకులు చవాకులు పేలటం దారుణమన్నారు. తల్లికి వందనం కార్యక్రమం పై వైసీపీ అధ్యక్షుడితో సహా పేటీఎం బ్యాచ్ చేస్తున్న విష ప్రచారాన్ని యార్లగడ్డ ఖండించారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియక విద్యార్థులు తల్లిదండ్రులు ఎదురు చూస్తూ ఉండేవారని గుర్తుచేశారు. విద్యార్థులకు ఇచ్చే చిక్కీలు కోడిగుడ్లలో సైతం కమిషన్ దండుకున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ఈ పథకాన్ని వర్తింపచేయటం జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడటం లేదన్నారు. గత ప్రభుత్వము కన్నా తమ ప్రభుత్వం సామాజిక పెన్షన్ల రూపంలో ఏడాదికి రూ. 13వేల కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికిరూ. 6,500కోట్లు, మత్స్యకార భరోసా పథకానికి రూ. 150 కోట్లు నిధులు అదనంగా ఇవ్వడంతో పాటు కొత్తగా ఏడాదికి మూడు సిలిండర్లు పథకానికి రూ. 2,600కోట్లు చొప్పున ఏడాదికి 20 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇస్తున్నట్లు యార్లగడ్డ గణాంకాలతో సహా వివరించారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ఐదేళ్ల అరాచక పాలనతో అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూనే, సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి



నంద్యాల రిపోర్టర్/ మోహన్ ( శుభోదయం న్యూస్): నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం చింతకుంట్ల ,గోస్పాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో స్వప్నిక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ లో వేసుకునే పంటలకు విత్తన శుద్ధి చేసుకోవాలని , మినుముకు మ్యాంగోజబ్ 2 గ్రామ్స్/ కేజీ విత్తనమునకు, ఇమిడా క్లోప్రిడ్ 5 గ్రామ్స్/ కేజీ విత్తనమునకు మరియు ట్రైకోడెర్మా విరిడి 10గ్రామ్స్/ కేజీ విత్తన ము నకు విత్తన శుద్ధి చేసుకోవాలని పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సూచించారు. నేల నుండి పంటకు ఆశించే చీడపురుగుల, తెగులు నుండి పంటను విత్తన శుద్ధితో కాపాడుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈఓ రామకృష్ణ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉష ,సంధ్య ,సుమలత పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల 28వ వార్డు నర్సు క్వాటర్స్ కు చెందిన బాలు అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా రెండు కిడ్నీల్లో రాళ్లు ఉండగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ దృష్టికి తీసుకెళ్లి అవార్డు జనసేన నాయకుడు సింహాసనం నగేష్ చికిత్సకు అయిన ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయించి రూ.78 వేలు మంత్రి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ సహకారంతో బాధితుడి ఇంటికి వెళ్లి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. బాధిత కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఇరువూరి శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపిన..

## పిడుగురాళ్ల పట్టణటీడీపీ నేతలు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఇరువూరి శ్రీనివాసులు గారిని కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన..పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను,పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి,జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్,పల్నాడు జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల ఖాసీం,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దూదేకుల సలీమ్.పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,నవ్యాంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన యువసేన మీడియా కమిటీ చైర్మన్ నడికుడి వెంకటేశ్వరావు,16వ వార్డు ఇంచార్జి జమ్మిశెట్టి రామకృష్ణ,20వ వార్డు ఇంచార్జి గోళ్ళ కిరణ్,1వ వార్డు ఇంచార్జి దేవుళ్ళ కామేశ్వరావు, 26వ వార్డు ఇంచార్జి షేక్.సైదా (కార్).మండల ఉపాధ్యక్షులు బయ్యారపు రమేష్,మండల కార్యదర్శి డికొండ కిరణ్,పిడుగురాళ్ల పట్టణ పవన్ కళ్యాణ్ ఫాన్స్ అధ్యక్షులు మంద జెస్సి,తదితరులు పాల్గొన్నారు.

## మద్దాయి కుంట ఎంపీ యూపీ పాఠశాలలో

# విద్యార్థులతో యోగా కార్యక్రమం



నూజివీడు, శుభోదయం న్యూస్: నూజివీడు మండలం మద్దాయి కుంట ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులతో మంగళవారం యోగా చేయించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో యోగా



ప్రధానమైన అంశం అన్నారు. యోగాతో ఎన్నో స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయని సోదాహరణంగా వివరించారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

## లింగసముద్రం మండలంలో

# ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం



లింగసముద్రం, మండలం రిపోర్టర్ – కె సురేష్ (శుభోదయం న్యూస్): ప్రతేక ప్రజా సమస్యల పరిస్కారం వ్యవస్థ కార్యక్రమం రేపు ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం లింగసముద్రంలో జరుగును, శ్రీయుత కందుకూరు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగును కాబట్టి మండల గ్రామ ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ తెలియజేసారు.

## రాజ్యసభ ఎంపీ శ్రీ పాక వెంకటసత్యనారాయణను

# మర్యాద పూర్వకంగా కలిసిన.....

### లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు నరసింహామూర్తి



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్): ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నందు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు జీ ఎం శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వికసిత భారత దేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11సంవత్సరాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



విచ్చేసిన రాజ్యసభ ఎంపీ శ్రీ పాక వెంకటసత్యనారాయణ గారిని లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం నరసింహమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి రాజ్యసభ ఎంపీగా సత్యసాయి జిల్లాకు మొదటిసారి విచ్చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అనంతరం స్థానిక సమస్యల గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆది మూర్తి. మండల ఉపాధ్యక్షులు హెచ్ ఆనందప్ప. ప్రధాన కార్యదర్శి నాగభూషణ. రాము. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలైన కుప్పడం చీరలకు జాతీయ అవార్డు రావడం బాపట్ల జిల్లాకే గర్వకారణం - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా: చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించింది. జాతీయస్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జులై నెల 14వ తేదీన అవార్డును అందుకోనున్న సంధర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కి, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కి శుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ .ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించనుంది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు. సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల కుప్పడంకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. చేనేత వృత్తినే నమ్ముకుని వందలాది చేనేత కుటుంబాలు బాపట్ల జిల్లా చీరాల పేరాలలో కొన్నేళ్లుగా జీవనం సాగిస్తున్నాయి. సంప్రదాయ మగ్గాలపై చేనేత కార్మికులు కష్టపడి నేసిన కుప్పడం చీరలకు ఒకప్పుడు ఎంతో డిమాండ్ ఉండేది. యంత్రాల జొరబాటుతో కుప్పడం చీరల ఉత్పత్తి సన్నగిల్లిందని కార్మికులు ఆందోళన చెందుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చేనేతల ఆశలు పునర్జీవం పోసుకున్నాయి. అలనాటి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంలో ప్రధానపాత్ర పోషించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏడాది జనవరి 9వ తేదీన కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు.ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించిందని అన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.. యార్లగడ్డ

## కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ వద్ద వంతెన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ...



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ క్యాంపస్ సమీపంలో 1కోటి 50 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేసిన గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్నున్న వంతెనకు ఎన్టీఆర్ ఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూఎన్డీఆర్ఎఫ్ లాంటి ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థ నా నియోజకవర్గంలో ఉండడం నాకు చాలా గర్వంగా ఉంది.సుమారు నాలుగు నెలల క్రితం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎన్ డి ఆర్ ఎఫ్ కు రావడం జరిగింది. మనకు ఇటీవల సంబంధించిన వరదలు విపత్కర పరిస్థితుల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ద్వారా ఎంతో మందిని కాపాడాం. వరదల సమయంలో ఎన్టీఆర్ ఎఫ్ క్యాంపస్లో 4-5 బోట్లు ఉన్న పరిస్థితి. తర్వాత పంజాబ్ నుంచి బోట్లను తెప్పించడం పరిస్థితులు చూశాం. ఎన్ డి ఆర్ ఎఫ్ ఈ రాష్ట్రంలో ఎక్కడ విపత్కర పరిస్థితి నెలకొన్న ముందుండి విపత్తుల నుండి ప్రజలను రక్షించడానికి పనిచేస్తుంది.గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండంగానే ఎన్టీఆర్ కు స్థలం కేటాయించిన పరిస్థితి.తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్టీఆర్ సంస్థలను ఓపెన్ చేయడానికి అమిత్ షా ఇక్కడికి వచ్చారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న ఎన్డీఆర్ఎఫ్కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఈ ప్రభుత్వం ముందుంటుంది.విపత్కర పరిస్థితుల్లో అందర్నీ రక్షించే ఎన్ డి ఆర్ ఎఫ్ కు వారు వెళ్లే దారిలో ఈ వంతెనను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. ఈ కార్యక్రమం లో గన్నవరం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో.....

### రాష్ట్ర ఎన్నికల పరిశీలకులను కలిసిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు



త్రిపురాంతకం, మండల రిపోర్టర్ – గుత్తా చిన్న మూర్తెయ్య (శుభోదయం న్యూస్): ఈరోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులను ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు కలవడం జరిగింది. ఎందుకనగా నియోజకవర్గ స్థాయిలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కష్టపడినటువంటి కార్యకర్తలను గుర్తించడం లేదని ఈరోజు రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలియజేయడమైనది ఇంకా మన రాష్ట్రంలో ఎక్కడను మండల పార్టీ అధ్యక్షులను నియమించలేదు. అది నియమించే ప్రక్రియ నియోజకవర్గం రాష్ట్ర పార్టీ కేంద్రకార్యాలయం నుంచి ముగ్గురు అబ్జర్వులను నియోజకవర్గ స్థాయిలో ఐవిఆర్ సర్వే చేపట్టి సర్వేలో ప్రకారము నిర్ణయిస్తారు. ఇట్లు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :17.06.2025 న దోర్నాల మండలం లోని నల్లగుంట్ల మరియు కొర్రప్రోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వ్యవసాయ మరియు అనుబంధ శాఖ ల అధికారులు ప్రతి మంగళవారం మిరియు బుధవారం రెండు గ్రామ లలో పర్యటన చేసి రైతులు సాగు చేసిన పంటలను సందర్శించి పంటల పై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహనా కల్పించడం, ప్రభుత్వ పథకాలను రైతులకు తెలియజేయడం, ఆధునిక మెలకువలు రైతులకు చెప్పడం, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవహగా న కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని రైతులకు వివరించారు.అలాగే ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామం లో సాగు చేసిన ప్రత్తి పంటను సందర్శించి ప్రస్తుతం ప్రత్తి పంటలో పచ్చ దోమ ను గుర్తించి ఈ పురుగు నివారణకు వేప గింజల కాషాయం ఎకరానికి 1 లీటరు పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు. అలాగే కౌలు రైతులకు కౌలు కార్డులు గ్రామ రెవిన్యూ అధికారి ద్వారా పొందాలని తెలియజేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో రైతులకు భూసారా పరీక్ష ఫలితల కార్డులను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జయ ప్రకాశ రావు, మల్లు నాయక్, పట్టు పరిశ్రమ %ూా% నాగరాజు నాయక్, సిబ్బంది ఆనందరావు, రైతులు పాల్గొన్నారు.





# వృథా అవుతున్న త్రాగునీరు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో పోచారం కాలనీలో ప్రధాన రహదారి పైన ఓ కుళాయి నుండి నీరు వృథా అవుతున్న దృశ్యం శుభోదయం రిపోర్టర్ కంట్లో పడింది. ఇదిలా ఉండగా కాలనీవాసుల నిత్యావసరాల కోసం ప్రధాన పైపు లైనుకు 24 గంటలు నీరు వచ్చే విధంగా ఓ ప్రధాన పైపులైను ఓ కుళాయి అమర్చారు. ప్రస్తుతం హా కుళాయి ఆఫ్ చేసే పరికరం పాడవడంతో కరెంట్ ఉన్నంత సేపు 24 గంటలు నీరు వృథాగా పోతున్నాయి. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి వృథా నీ ఆపగలరని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఖని పట్టణం లో అర్ధరాత్రి వీధులలో నైట్ పెట్రోలింగ్ నిర్వహించిన వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనారెడ్డి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అర్ధరాత్రి అల్లరి మూకల ఆగడాలను అరికట్టి వారి నుండి రక్షించడం కొరకు రాత్రి వేళల్లో గోదావరిఖని వీధి వీధిలో డ్యూటీయే లక్ష్యంగా నేరాలను అదుపు చేయడంలో తనదైన స్టైల్ లో ముద్ర వేసుకొని దూసుకుపోతున్న వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి.

## రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కేసులు

### మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని, రేవంత్ రెడ్డి తన 18 నెలల పాలనలో కేటీఆర్ గారిపై 14 కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగా ఏసీబీ కార్యాలయానికి విచారణకు తెలంగాణ భవన్ నుంచి వెళ్తున్నా సందర్భంగా కేటీఆర్ ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, 420 హామీల ఊసే లేదన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.కేటి రామన్న కడిగిన ముత్యంలా బయటికి రావాలని అంజనేయ స్వామి నీ వేడుకుని వారికి అంజనేయ స్వామి దీవెనలు ఉంటాయని మా వానరా సైన్యం తోడుగా ఉంటుందని రామన్న తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమం మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## 16వ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధులకు మహిళలకు అన్నదానం చేసిన రోడ్డ సంపత్ లక్ష్మి పుణ్యదంపతులు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): టిబిజికేఎస్, ఎస్ అండ్ పి సి ఫిట్ సెక్రటరీ దంపతులు మంగళవారం రోజున 16 వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోచమ్మ గుడి ఆవరణలో వృద్ధులకు మహిళలకు అన్నదానం చేసినారు,ఇలాంటి వివాహ మహోత్సవాలు



మరెన్నో జరుపుకోవాలని ఆ పోచమ్మ తల్లి ఆశీస్సులు వీరి కుటుంబం పైన ఉండాలని ఆశీర్వదించినారు, ఈ కార్యక్రమములో డీ జే ఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ రిపోర్టర్, శుభోదయం రామగుండం స్టాఫ్ రిపోర్టర్ పురమాల తిరుపతి, వాస్తవం నెట్వర్క్ ఇంచార్జి మామిడి స్వామి, ఎరుకల నాగరాజు, గద్దల అనిల్ కుమార్ ఆర్ఎస్ న్యూస్ రిపోర్టర్ టిఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, పురమాల సురేష్ తో పాటు వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువల పూడిక తొలగింపు, ట్రేడ్ లైసెన్సులపై వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి,(శుభోదయం న్యూస్): వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు పరిశుభ్రం చేయడం, మురుగు నీటి కాలువల పూడిక తొలగింపు పనులతో పాటు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై వ్యాపారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు.




ఇందులో భాగంగా ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ప్రజా మరుగుదొడ్డి శుభ్ర పరిచే కార్యక్రమాన్ని , లక్ష్మీ నగర్ లో వ్యాపారులకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని , 23 వ డివిజన్ లో మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించే కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి పర్యవేక్షించారు. అనంతరం చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిషేధం,వీధి కుక్కల కాటు బారినపడకుండా కాపాడుకోవడంపై అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యక్రమం విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో సానిటరీ సిబ్బంది , మెప్మా సిబ్బంది ,ఆర్ పి లు , సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### కార్పొరేషన్ ఇంచార్జ్ కన్నూరి ధర్మేందర్



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): జూన్ 19న హైదరాబాద్ లో జరిగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వి హెచ్ పి ఎస్ విలేకరుల సమావేశ%శీ% అనంతరం పెద్దపల్లి జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ని ఘనంగా సన్మానించిన పెద్దపల్లి జిల్లా నాయకులు. 17.06.2025 గోదావరిఖనిలో విలేకరుల సమావేశంలో వికలాంగుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించి సమాజంలో గౌరవమైన స్థానాన్ని సంపాదించి పెట్టిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఘనంగా సన్మానించే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయటానికి ఈనెల 19న హైదరాబాదులో ఘన సన్మానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి



పెద్దపల్లి జిల్లాలోని విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో హైదరాబాదు కు తరలిరావాలని ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరారావు మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యం ఎస్ పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చెందు మాదిగ, అంబాలా రాజేందర్ మాదిగ, కొండల రాజేందర్ కుమార్ మాదిగ, కన్నూరి దర్మేందర్, మడిపెల్లి దశరథం తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం మండల రైతులతో ప్రత్యక్ష సంభాషణ





జిన్నారం : (శుభోదయం న్యూస్ ) పటాన్చెరు ఇన్చార్జి భాస్కర్ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆదేశాల మేరకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం మండలం మాదారం కొల్లాన్ అనంత రెడ్డి గార్డెన్ లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమ ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి సూచన మేరకు కేంద్రంలో నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన నేపథ్యంలో మోడీ గారి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులకు అనుకూల నిర్ణయాలు రైతు సంక్షేమ పథకాలను రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆదెల్లి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోల్కార్ రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, గుమ్మడిదల మండల అధ్యక్షుడు ఐలేష్,వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా రాష్ట్ర నాయకులు రైతు సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



పటాన్చెరు, నియోజకవర్గం ఇన్చార్జి భాస్కర్ (శుభోదయం న్యూస్): మేడ్చల్ నియోజకవర్గంలోని షామీర్ పేట్ మూడు చింతల పల్లి గ్రామంలో "వెంకట సాయి ప్రవేట్ లిమిటెడ్" కంపెనీలో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికుడు శివ పని చేయడం జరుగుతుంది. అక్కడ పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శివ అనే కార్మికుడు మరణించడం జరిగింది.శివ భవన నిర్మాణ కార్మికుడు బాలనగర్ ఇంద్రనగర్ కాలనీలో నివాసం ఉండేవాడు. కూలి కోసం మూడు చింతలపల్లి కి వెళ్లేవారు.అక్కడ మరణించిన శివ వాళ్ల కుటుంబ సభ్యులకు, బంధువులకు, ఇంద్రనగర్ కాలనీవాసులకు విషయం తెలిసిన వెంటనే శివ మృతదేహం దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. అలాగే ఇంద్రనగర్ కాలనీవాసులు చనిపోయిన శివ కుటుంబ సభ్యులు ఏం చేయాలో అర్థం కాక మా కుటుంబానికి ఎవరైతే న్యాయం చేస్తారని ఇంద్రనగర్ కాలనీవాసులను తెలుసుకొని, శివ కుటుంబ సభ్యులు మరియు ఇంద్రనగర్ కాలనీవాసులు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం దగ్గరికి వెళ్లి ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం గురించి తెలిపారు. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన వెంకట సాయి ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ దగ్గరికి వెళ్లి శివ కుటుంబానికి ఎలాగైనా న్యాయం చేయాలని నష్టపరిహారం 8 లక్షల రూపాయలు చెక్కు రూపంలో శివ కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది. శివ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు గిరి, చక్రి, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి.. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం కాళిందిని



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్- 17: మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టేందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.**

## కార్మిక శాఖ మంత్రి వివేక్ కి శుభాకాంక్షలు తెలియజేసిన..... కూకట్పల్లి ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 17: ఇటీవల మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన జన హృదయ నేత, కార్మిక బంధువు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి



మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి వెంకటస్వామి ఆదర్శనంగా తీసుకుని పేద ప్రజల కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ కార్యదర్శి కే.సురేష్, జాయింట్ సెక్రటరీ డి.వెంకటపతి,పోలేపల్లి శ్రీకాంత్,ఆర్గనైసింగ్ సెక్రటరీ యస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మండల కేంద్రంలో ఎరువుల పురుగుల మందు దుకాణాలను తనిఖీ చేసిన

### జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూన్- 17: పెద్దపల్లిలో ఎరువులు పురుగు మందులు విత్తనాల దుకాణాలను పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి. ఆది రెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్. మండల వ్యవసాయ అధికారిని అలివేణి తో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డీలర్లు నకిలీ పురుగు మందులు ఎరువులు, విత్తనాలు అమ్మకూడదని స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్ని సవ్యంగా కంట్రోల్ ఆర్డర్ ప్రకారం రిజిస్టర్లను నిర్వహించాలని రైతులు కోరుకున్నటువంటి విత్తనరకాలను గాని , ఎరువులు కానీ పురుగు మందులు కానీ ఇవ్వాలని, గడువు ముగిసినటువంటి పురుగుమందులు కానీ విత్తనాలు కానీ ఎరువులను కానీ ఎప్పటికప్పుడు వెనక్కి తిరిగి పంపించాలని ఎట్టి పరిస్థితులలో రైతులకు అమ్మకూడదని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు వరిలోమధ్య కాలిక రకాలను వేసుకోవాలని సూచించారు.

## రెండు రోజుల క్రితం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వెళ్లిన వేముల రాజమౌళి...

## ఊహించని రీతిలో పులాంగ్ కెనాల్ లో విగత జీవిగా లభ్యం...

ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి రెండు రోజులకు పులాంగు కెనాల్ లో విగత జీవిగా లభ్యమయ్యాడు... మృతుడు వేముల రాజమౌళిగా గుర్తించారు... పూర్తి సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగో టౌన్ పరిధిలో గల వంద ఫీట్ల రోడ్డు లో శ్రీ భీమరాయ ఆలయ సమీపంలోని నూతనంగా నిర్మించిన పులాంగ్ బ్రిడ్జి కాలువలో వేముల రాజమౌళి అనే 60 ఏళ్ల వృద్ధుడి మృతదేహం ఉదయం ఎనిమిది గంటల సమయంలో లభ్యమైంది.. అయితే మృతుడుకి అనారోగ్యంగా ఉండేవాడని, మందులు వాడుతున్నారని వారి కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు... అలాగే 16వ తేదీ ఉదయం నుండి కనబడడం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.. అయితే చుట్టూ పక్కల కాలనీలలో వెతుకుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు..మృతుడికి కుమార్తెలు,కుమారుడు వున్నట్టు చెప్పారు... కుమారుడు ఆస్ట్రేలియా లో ఉంటున్నట్టు తెలిపారు.. ఏదైతే కెనాల్ లో ఎక్కువ నీరు ఎక్కువ లేవు..ప్రమాద వశాత్తూ కాలువలో పడి మృతి చెంది వుంటాడని స్థానికులు భావిస్తున్నారు..సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాల ఆధారంగా పోలీసులు మరి ఏ విధంగా చనిపోయాడనే కోణంలో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు...

## ఓ యువకుడిపై ఓ వర్గానికి చెందిన పదులసంఖ్యలో మూకుమ్మడి దాడి...

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో ముదిరాజ్ యువకుడి పై ఓ వర్గం యువకులు 40 మంది అమానుష దాడి చేసిన ఘటనలో పోలీసులు కేవలం ఆరుగురిపై కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ మిగతా నిందితులను అరెస్టు చేయాలని బాధితుడికి మద్దతుగా మోర్తాడ్ గ్రామం కొన్ని కుల సంఘాల సభ్యులు మోర్తాడ్ 63 జాతీయ రహదారిపై ధర్నా రాస్తా రోకో నిర్వహించారు.పోలీసులకు కుల సంఘాల సభ్యుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది.రొయ్యల సురేశ్ పై దాడీ చేసిన మిగతా 34 మందిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సి ఐ పొన్నం సత్యనారాయణ జోక్యం చేసుకుని విచారణ చేపట్టి 24 గంటల్లో న్యాయం చేస్తానని మాట ఇవ్వడంతో కుల సంఘాల సభ్యులు రాస్తారోకో విరమించారు. దీంతో కొద్దిసేపు వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడింది.

సంపాదకీయం

# ఖరీఫ్ ప్రణాళిక ఏదీ

కోటిన్నర ఎకరాల సాగు భూమి, 60 లక్షల మంది రైతులు ఉన్న ఒక రాష్ట్రానికి సమగ్ర వ్యవసాయ విధానమే ఇప్పటి వరకూ లేదని మీకు తెలుసా? బహుళ పంటలు పండే నేలలున్న ఒక రాష్ట్రం మోనో క్రాపింగ్ వైపు పరుగులు తీస్తుందనీబీ రాష్ట్రానికి అవసరమైన అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఇతర దేశాల నుండీ, ఇతర రాష్ట్రాల నుండీ దిగుమతి చేసుకుంటున్నదనీ మీకు తెలుసా? దేశం మొత్తంలో గత ఐదేళ్లుగా సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయని ఏకైక రాష్ట్రం, గత నాలుగేళ్లుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళిక కూడా విడుదల చేయని రాష్ట్రం ఏదో మీకు తెలుసా? మొత్తం సాగుదారులలో 36 శాతం కౌలు రైతులే ఉన్న రాష్ట్రం ఏదో మీకు తెలుసా? వీటన్నిటికీ ఒకే జవాబు: తెలంగాణ! ఈ సారి నైరుతి ఋతుపవనాలు పది రోజుల ముందుగానే రాష్ట్రానికి వచ్చేశాయి. చాలా జిల్లాలలో వానలు కురుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా వ్యవసాయ రంగంపై దృష్టి సారించాల్సిన సందర్భం ఇది. కానీ జరుగుతున్నది గమనిస్తే ప్రభుత్వం, ముఖ్యంగా వ్యవసాయశాఖ పనితీరు అంచనాలకు అనుగుణంగా లేదు. గత ప్రభుత్వ పాలనా నిర్వాకాల వల్ల రాష్ట్రానికి నిధుల కొరత ఎంతైనా ఉండవచ్చు. కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితులు బేరీజు వేయకుండా, ప్రాధాన్యతలు నిర్ణయించుకోకుండా ముందుకు సాగుతున్నది. వృద్ధ, ఒంటరి, వితంతు, బీడీ కార్మిక మహిళలకు, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాల మహిళలకు ఆసరా పెన్షన్‌లు ఇవ్వడానికి నిధుల కొరత ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ అందాల సుందరి ఎంపిక పోటీలను మాత్రం ధూమ్ ధామ్‌గా నిర్వహించింది. ఫలితంగా ఆరోపణలు, విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమిటి? 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి ఈ రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా అందిస్తున్న ఎకరానికి రూ.6వేల సహాయం కూడా ఇప్పటికీ అనేకమంది రైతులకు అందనేలేదు. రైతు భరోసా పెట్టుబడి సహాయం కౌలు రైతులకు కూడా అందిస్తామని ఇచ్చిన హామీ అసలు అమలుకు నోచుకోలేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇరవై రోజులు పనిచేసి ఉండాలన్న నిబంధన వల్ల, భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందనేలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలు చేస్తున్నా, రైతులు తెచ్చిన ధాన్యానికి కనీస మద్దతు ధర మాత్రమే చెల్లిస్తున్నది తప్ప, రైతులకు హామీ ఇచ్చిన విధంగా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇప్పటికీ ఒక్కరికీ వేయలేదు. రబీ సీజన్‌లో వరిని ప్రోత్సహించడం మంచిది కాదని రైతు స్వరాజ్య వేదిక, ఇంకా ఇతర నిపుణులు స్పష్టంగా చెప్పినా ప్రభుత్వం ముందుకే వెళ్ళింది. ఫలితంగా ఈ సీజన్‌లో సన్న ధాన్యం సాగు భారీగా పెరిగిపోయింది. ఈ సీజన్‌లోనూ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేస్తుంది కానీ, బోనస్ చెల్లించడం లేదు. ఇందుకు కారణం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే. ఈ విషయం కూడా మేము ఆ రోజే స్పష్టంగా ప్రకటించాం. వరికి బదులుగా ఇతర పంటలకు బోనస్ చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మేము హెచ్చరించిన విధంగానే ఇప్పుడు జరిగింది. వరి సాగు చేసిన రైతులు, భూగర్భ జలాలు ఎండిపోయి, పంటలు ఎండిపోయి నష్టపోయారు. ఇప్పుడు అకాల వర్షాలతో పంటలు తడిచి నష్టపోతున్నారు. బోనస్ కూడా అందడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఖరీఫ్ నుండీ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన , కొన్ని పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (%ఔదీజxూ%) అమలును నిలిపి వేసింది. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుందన్న భరోసా లేకుండా పోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన అభయ హస్తం మేనిఫెస్టోలో రాష్ట్రంలో అన్ని పంటలు కవర్ అయ్యేలా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. పైగా రైతులు చెల్లించాల్సిన పంటల బీమా ప్రీమియం కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఖరీఫ్, 2024%-%2025 రబీ సీజన్‌లలో పంటల బీమా పథకాన్ని అమలు చేయలేదు. ఈ సీజన్‌లో పంటల బీమా పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మీడియాలో వార్తలు వచ్చాయి గానీ, పంటల బీమా పథకానికి సంబంధించిన నోటిఫికేషన్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఇప్పటి వరకూ విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే పంటల బీమా పథకం నోటిఫికేషన్ విడుదల చేయాలి. కౌలు రైతులకు కూడా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. రైతులు జులై 31 వరకూ పంటల బీమా పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది కనుక, రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు, పోడు రైతులు, అసైన్డ్ రైతులతో సహా, వాస్తవ సాగుదారుల పేర్లు ఈ ఖరీఫ్ సీజన్‌లో నమోదు చేసి, వారికి పంటల బీమా పథకం వర్తించేలా చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత పదహారు నెలల్లో భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు మూడు సందర్భాలలో ఎకరానికి రూ.10వేల పరిహారం చెల్లించినా, ఆ పరిహారం కూడా వ్యవసాయం చేయని భూ యజమానులకు అందింది తప్ప, సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు అందలేదు. ఈ అన్యాయాన్ని సరిచేయాలి. కౌలు రైతుల గుర్తింపుపై ప్రభుత్వంలోనూ బయటా చాలా చర్చలు జరుగుతున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. మంత్రులు నిర్వహించిన జిల్లాల ప్రజాభిప్రాయ సేకరణలో కూడా కౌలు రైతులను గుర్తించి వారికి సహాయం చేయాలని ఎక్కువమంది భావించినా ప్రభుత్వం పట్టించుకోలేదు.

# రష్యాకు తత్వం బోధపడాలి!



శాంతి సాధన కోసం తుర్కియేలో రష్యా%-%ఉక్రెయిన్‌ల మధ్య చర్చలకు 24 గంటల ముందు 'ఆపరేషన్ స్పైడర్స్ వెబ్' పేరిట ఉక్రెయిన్ ప్రయోగించిన వందలాది డ్రోన్లు ఆదివారం రష్యా సైనిక స్థావరాలు అయిదింటిలో భారీ విధ్వంసం సృష్టించగలిగాయి. మరోవైపు రష్యా అంతకుముందూ, ఆ తర్వాతా ఉక్రెయిన్ నగరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇలా పరస్పర దాడుల నేపథ్యంలో సోమవారం జరిగిన చర్చలు సహజంగానే గంటన్నరలో ముగిశాయి. కరచాలనాలు లేకుండా, కాల్పుల విరమణ ఊసెత్తకుండా యుద్ధఖైదీల మార్పిడిపై ఒప్పందం కుదుర్చుకుని రెండు బృందాలూ నిష్క్రమించాయి. అయిదు స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రయత్నించిన మాట వాస్తవమే అయినా మూడు చోట్ల దాడుల్ని నిరోధించగలిగామని రష్యా చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా తమ డ్రోన్లు రష్యాలోని 41 బాంబర్ విమానాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ వివరిస్తోంది. దానికి వేలకోట్ల నష్టం వాటిల్లిందని చెబుతోంది. రష్యా దాడుల పర్యవసానంగా ఈ మూడేళ్ల కాలంలో ఉక్రెయిన్ సైన్యం వేలాదిమందిని కోల్పోయింది. ఇలాంటి నష్టాలను పెద్ద దేశం కనుక రష్యా భర్తీ చేసుకోగలుగుతోంది. అందుకే నల్లసముద్రంలో రష్యా దూకుడును తగ్గించేందుకు ఉక్రెయిన్ పూర్తిస్థాయిలో డ్రోన్‌లను నమ్ముకున్నట్టు కనబడుతోంది. యుద్ధం మొదలైన తొమ్మిది నెలల తర్వాత ఉక్రెయిన్ తొలిసారి 2022 డిసెంబర్‌లో రష్యా భూభాగంలో దాడులు మొదలు పెట్టింది. ఈ మూడేళ్ల కాలంలో తన స్థావరాలు, ఇంధన డిపోలు, యుద్ధ విమానాల గోడౌన్లు పటిష్టం చేసుకోవటంలో రష్యా శ్రద్ధ పెట్టిన మాట నిజమే అయినా ఉక్రెయిన్ సైతం డ్రోన్ల వినియోగంలో తన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే పనిలోబడింది. ఆ విషయంలో అది విజయవంతమైందని ఆదివారంనాటి దాడులు వెల్లడిస్తున్నాయి. ప్రత్యర్థి దేశం తమతో పోలిస్తే పిపీలకమని, తమది అగ్రరాజ్యం, సంపన్న దేశమని మిడిసిపడే పరిస్థితి వర్తమాన కాలంలో ఎవరికీ లేదని ఉక్రెయిన్ దాడి వెల్లడిస్తోంది. యుద్ధం తప్పనిసరైనప్పుడు అందుకు అనుగుణంగా లోతైన అధ్యయనం చేసి, ఎప్పటికప్పుడు తనను తాను తీర్చిదిద్దుకున్న పక్షమే దీటుగా నిలబడగలుగుతుంది. ఉక్రెయిన్ ఆ పని చేయగలిగిందని ఈ ఉదంతం నిరూపిస్తోంది. యుద్ధం ప్రారంభించిందీ, దాన్ని వద్దు వద్దని ఎంతమంది చెబుతున్నా వినకుండా కొనసాగిస్తున్నదీ రష్యాయే గనుక అది ప్రస్తుత నష్టానికి తనను తానే నిందించుకోవాలి. చర్చలు ప్రారంభమయ్యాకైనా గౌరవప్రదంగా కాల్పుల విరమణకు సిద్ధమై తన డిమాండ్లేమిటో చెబితే వాటిపై ఉక్రెయిన్ వైఖరేమిటో తేటతెల్లమయ్యేది. చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినా, నిలిచిపోయిన యుద్ధాన్ని తిరిగి కొనసాగనీయరాదన్న ఆత్రుత అందరిలో వుండేది. అందువల్ల కొంత రాజీకి ఉక్రెయిన్‌ను ఒప్పించటానికి కూడా ప్రయత్నాలు సాగేవి. కానీ చర్చలకు ఒప్పుకున్నాక కాల్పుల విరమణ ఇంకా ఉనికిలోకి రాలేదన్న ఏకైక కారణంతో అది దాడుల్ని కొనసాగించింది. రష్యా దురాక్రమించిన భూభాగమంతా వెనక్కిస్తే తప్ప యుద్ధ విరమణ ఉండబోదని మొన్న జనవరి నెలాఖరున ఉక్రెయిన్ చెప్పటంతో ఆగ్రహించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశానికి ఇకపై అమెరికా నిఘా సమాచారం అందబోదని ప్రకటించారు. తాజా దాడులు గమనిస్తే ఉక్రెయిన్ ఆ అవరోధాన్ని కూడా అధిగమించగలిగిందని అర్థమవుతుంది. పైగా రష్యా గడ్డపైకి ట్రక్కుల్లో డ్రోన్లు తీసుకెళ్లి, లక్ష్యాలను చేరుకోగానే అవి ఒక్కసారిగా ఎగిరి యుద్ధ విమానాలను ధ్వంసం చేసేలా పథకం రచించింది. ఈ పరిణామానికి రష్యా ఎటూ ఆందోళన పడుతుంది. కానీ పాశ్చాత్య దేశాలు సైతం కంగారు పడక తప్పదు. ఎందుకంటే ఎవరి నిఘా సాయమూ లేకుండా చవగ్గా లభించే డ్రోన్లతో రష్యావంటి దేశంలో పెనువిధ్వంసం సృష్టించగలగటం మాటలు కాదు. తమ పొరుగునేవుండి, తమ ప్రోత్సాహంతో రష్యాను చీకాకు పర్చటానికి ముందుకొచ్చిన చిన్న దేశం సైనికంగా ఇంత పటిష్టం కావటం పాశ్చాత్య దేశాలు జీర్ణించుకోలేనిది. 2014 మొదట్లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా వుండిన విక్టర్ యెనుకోవిచ్ తమ కీలుబొమ్మ కాలేదని అతన్ని కుట్రపూరితంగా పడగొట్టి జెలెన్‌స్కీని ప్రతిష్టించింది పాశ్చాత్య దేశాలే. అందుకు అమెరికా సైతం దన్నుగా నిలబడింది. నాటోను తూర్పువైపు విస్తరించాలన్న ఆ దేశాల దురాలోచనే ఇందుకు కారణమని గ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ దురాక్రమణకు తెరతీశారు. డ్రోన్ దాడుల్లో రష్యా కోల్పోయిన యుద్ధ విమానాలు టియూ%-%95, టియూ%-%160 విమానాలు. అవి క్రూయిజ్ క్షిపణుల్ని ప్రయోగించగల సామర్థ్యం వున్నవి. ఉక్రెయిన్ చెబుతున్నదే నిజమైతే రష్యా వైమానిక పాటవం 34 శాతం కోల్పోయిందని సైనిక నిపుణుల అంచనా. వీటిని తిరిగి సమకూర్చుకోవాలంటే వేలాది కోట్ల రూబుళ్ల వ్యయమవుతుంది. రష్యాకు తత్వం బోధపడినట్టేనా? తమ దాడులతోపాటు పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షల తీవ్రతను పెంచాలన్నది జెలెన్‌స్కీ వాదన. కానీ అమెరికా కనుసన్నల్లో నడిచే ఆ దేశాలు అందుకు సిద్ధపడలేవు. యుద్ధాన్ని ప్రారంభించటం సులభమే, కొనసాగించటమూ పెద్ద కష్టం కాదు. కానీ ముగించటం అత్యంత క్లిష్టమైనది. ఇరుపక్షాలకూ అప్పటికే యుద్ధం ప్రతిష్టాత్మకంగా మారిపోతుంది. విరమణకు సిద్ధపడితే దేశాన్ని పాదాక్రాంతం చేశారన్న అపఖ్యాతి వస్తుంది. అలాంటి అవమానాన్ని దిగమింగటానికి జెలెన్‌స్కీ సిద్ధంగా వున్నా పుతిన్ ససేమిరా అనటమే ప్రస్తుత సమస్య. ఇప్పటికే ఎంతో జాప్యం జరిగింది. కనుక ఈ యుద్ధం ఆపటానికి ప్రపంచ దేశాలు ప్రయత్నించాలి. తగిన హామీలిచ్చి పుతిన్‌ను ఒప్పించాలి.

# గద్దర్ అవార్డ్స్ ఎంపిక పారదర్శకమేనా.. పునః సమీక్ష చేయాల్సిందేనా?

ఏదైనా అవార్డుల ఎంపిక కోసం జ్యూరీ మెంబర్స్‌గా యాక్టివ్‌గా సినిమాల్లో పనిచేసే వారికంటే విశ్రాంత దర్శకులో, రచయితలో, సినిమాలపై అధ్యయనం చేసినవారో, సినీ విశ్లేషకులో ఎక్కువ శాతం జ్యూరీ మెంబర్స్‌గా నియమించబడుతారు.. ఒకవేళ వర్తమాన సినిమా వ్యక్తులు ఉన్నా కూడా, వారు పని చేసినటువంటి సినిమాను అవార్డు పోటీలో దరఖాస్తు చేయకూడదు. లేదా వారు జ్యూరీలో ఉండకూడదు.. కానీ గద్దర్ అవార్డ్స్ కోసం అప్లై చేసిన సినిమాల్లో పనిచేసిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ సెలక్షన్ కమిటీ జ్యూరీ మెంబర్స్‌గా ఉండడం, కమిటీ వేసిన వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. వాస్తవానికి అలాంటి అవార్డులు చెల్లవు.

**ఇంజినీరింగ్‌లో డిమాండ్ ఉన్న కోర్సులు ఇవే..**

ఉదాహరణకు గద్దర్ అవార్డు ప్రకటించిన ఓ సినిమాకు పాటలు రాసిన రచయిత, ఎంపిక చేసే జ్యూరీలో ఉన్నాడు. అప్పుడు ఆ సినిమా అనర్హతకు గురవుతుంది. అలా జరగకపోతే, ఈ అవార్డుల ఎంపిక పారదర్శకంగా జరగనట్లేనని రుజువు అవుతుంది. ఇలాంటి అవకతవకలు ఇంకా ఎన్ని ఉన్నాయో? దీర్ఘంగా పరిశీలిస్తే గానీ తెలియదు.. ఇక ఒక ప్రముఖ మెంబర్ తన రాజకీయ ఎజెండాతో, పట్టు పట్టి మరీ ఒక సినిమాకు అవార్డు వచ్చేలా ఒత్తిడి తెచ్చారట. ఇది పారదర్శకమా?

**వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి!**

**సినిమాలు చూడకుండానే..**

వాస్తవానికి న్యాయ నిర్ణేతలందరూ అన్ని సినిమాలను కలిసి కట్టుగా, పూర్తి సినిమాను శ్రద్ధగా చూసి, విధి విధానాలను పాటించి, సినిమాలో వివిధ అంశాలకు మార్కులు వేసి, వాటన్నింటిని జమ చేసి, సమిష్టిగా ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అసలు జరిగిందా? జ్యూరీ సభ్యులందరూ కలిసి మొత్తం సినిమాలను పూర్తిగా వీక్షించారా? వీక్షించకుండానే, హాజరు అయినట్లు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి 5 - 10 నిమి షాలు అక్కడి నుండి వెళ్లిపోవడం బాధ్యతారాహిత్యం కాదా? ఈ రకంగా అశ్రద్ధగా చేసిన సినిమాల ఎంపిక ఎలా చెల్లు బాటు అవుతుంది? కొన్ని సినిమాలకు అన్యాయం జరిగినట్లే కదా! మొత్తం సుమారు 1200 సినిమాలు పారదర్శకంగా చూసి అవార్డులు ఇవ్వాలనుకుంటే.. రోజుకు రెండు సినిమాలు చూసినా 600 రోజులు పడుతుంది. నెలా రెండు నెలల్లో సాధ్యపడే పనికాదు. ఇప్పుడు అన్ని సినిమాలు చూడకుండా ఎంపిక చేసినట్లే కదా! ఎలా చెల్లుతాయి?

అవినీతి ఆరోపణలు ఉన్నా.. ఈ అధికారులను బదిలీ చేయరా?

ఒక్కో ఏడాది.. 3 సినిమాలకే అవార్డులా?



2014 నుండి 2023 వరకు అవార్డులు ఇవ్వలేదని, వాటిని కూడా భర్తీ చేయాలని ఎవరు సలహా ఇచ్చారో కానీ, అది కూడా అర్థరహితంగా ఉన్నది. ఇస్తే అన్ని శాఖలకు న్యా యం చేయాలి లేదా 'గతం గతః' అని గత ప్రభు త్వం పై నెట్టివేసి, ప్రస్తుత పాలన లో మేం 2024 నుండి మొదలు పెట్టినం అంటే సరిపోయేది. ఇప్పు డు 10 సంవత్సరాలకు ఒకేసారి సంవత్సరానికి 3 సినిమా లు ఎంపిక చేసి అవార్డులు ప్రకటించడం అన్యాయం. ప్రతి సంవత్సరానికి, సినిమాలతో పాటుగా సినిమాల్లో పనిచేసిన వివిధ విభాగాలకు కూడా అవార్డులు ఇవ్వాలి కదా? ఈ రకంగా సంవత్సరానికి సుమారు 50 చొప్పున 10 సంవత్సరాలకు 500ల మంది నిపుణులు ఫిలిం అవార్డ్స్ కోల్పోయారు.

విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

గద్దర్‌ని అవమానించినట్లు కాదా?

ఇక కమర్షియల్ సినిమాలకు అలవాటు పడ్డ ఎక్కువ శాతం సభ్యులు జ్యూరీలో ఉన్నప్పుడు, కళాత్మక, అర్థవంతమైన, సృజనాత్మక సహజ సిద్ధ సినిమాల విలువ వారికి ఏం తెలుస్తుంది? ఇది వారు ఎంపిక చేసిన సినిమాల లిస్ట్ చూస్తేనే అర్థం అయిపోతున్నది. వాళ్లకు ఎలాంటి సినిమాలకు అవార్డులు ఇవ్వాలో తెలియదని.. పక్కా కమర్షియల్ సినిమాలకు అవార్డులు ఇచ్చేదే ఉంటే, మొదలే తెలియ చేయనుండే, అవార్డుల కోసం అర్హత కలిగిన వారెందరో దరఖాస్తులు పెట్టేవారు కాదేమో.. గద్దర్ పేరు మీద అవార్డులు అని ప్రకటిస్తే, విలువలు కలిగిన సృజనాత్మక సినిమాల ఎంపిక అనుకొని భ్రమపడ్డారు. అలాంటి అత్యధిక డబ్బు సంపాదనే లక్ష్యంగా, అసాంఘీక కథాంశాలతో రూపొందించిన సినిమాలకు ఇచ్చే ఆ అవార్డుల పేరు, ప్రజా యుద్ధ నౌక, పేద ప్రజల గొంతుక ఐనా గద్దర్ పేరు ఎందుకు పెట్టాలి? ఎంపిక చేసిన సినిమాలకు గద్దర్ ఇమేజ్‌కి ఏమైనా పొంతన ఉన్నదా? ఆ మనిషిని గౌరవించాలనుకున్నారు కానీ ఈ నిర్ణయాల వల్ల, అవలంభించిన ప్రక్రియ వల్ల ఆయనకు అవమానమే జరిగింది. ఈ క్యాపిట లిస్టిక్ వ్యవస్థను అసహ్యించుకునే వ్యక్తి పేరు మీద క్యాపిటలిస్టిక్ సినిమాలకు అవార్డులు ఇస్తున్నారు. ఏ అవార్డులను ఆయన తిరస్కరించాడో, ఆయన మరణానంతరం ఆయన పేరు మీద ఆయన వ్యక్తిత్వానికి అసంబద్ధమైన అవార్డులు ఇస్తున్నారు.

తెలంగాణ సినిమా పాలసీ తేవాలి..

మహారాష్ట్రలో మరాఠీ సినిమాలను ప్రోత్సహించినట్లుగా, తెచ్చుకున్న తెలంగాణలో ఇక్కడి నేపథ్య సినిమాలకు అవా ర్డులు ఇచ్చి ప్రోత్సహించాలి. దానికంటే మొదలు.. ఒక ఫిల్మ్ ఇన్స్టిట్యూట్, లేదా ఉన్న యూనివర్శిటీస్‌లో ఫిల్మ్ ప్రొడక్షన్ మేనేజ్మెంట్, క్రాఫ్ట్ మెన్‌షిప్ కోర్సులు పెట్టాలి. సబ్మిట్ చేసిన ప్రాజెక్ట్‌ని ఎంపిక చేసి %చీఖీణజ% లాగా %uఖీణజ ఎశీ% ప్రొడక్షన్ లేదా ప్రొడక్షన్ లేదా ఫైనాన్స్ చేసి నిర్మాణాన్ని పెంపొందించా లి, తీసిన సినిమాలకు ఉన్న థియేటర్లలో చోటేనా కల్పించాలి. లేదా ప్రభుత్వమే మినీ థియేటర్స్ కట్టుకోడానికి వెసులుబాటు కల్పించాలి. ఓటీటీ, డిజిటల్ స్క్రీనింగ్ ప్రభుత్వమే చేపట్టాలి. తీసిన సినిమాలకు పన్ను మినహాయింపు, సబ్సిడీ కల్పించి, తీసిన సినిమాలను అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌కు పంపించి, ప్రాంతీయ నిర్మాతలను మొట్టమొదలు ప్రోత్సహించి, ప్రత్యా మ్నాయ తెలంగాణ సినీ పరిశ్రమ స్థాపనకు "తెలంగాణ సినిమా పాలసీ" తేవాలి. ఆ తరువాతే అవార్డులు ప్రకటిస్తే అర్థవంతంగా ఉంటుంది.

అవార్డుల ఎంపిక చెరపలేని మచ్చ

ప్రస్తుతం తెలంగాణ సినిమాల నిర్మాణమే లేదు.. బహుమా నాలు దేనికి? ఒకవేళ ఇవ్వాలనుకున్నా సృజనాత్మక తెలంగాణ సినిమాలకే ఇవ్వాలి. "తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్" అని నామకరణం చేసి, సామాజిక సృహ, ప్రజల్లో చైతన్యం కలిగించే పాటకు గానీ సినిమాకు గానీ ప్రతిష్టాత్మక "గద్దర్ అవార్డు" ప్రకటించి గద్దర్ ఖ్యాతిని నిలబెట్టాలి. ఇన్ని అంశాల నేపథ్యంలో ఈ అవార్డులను రద్దు చేసి, పద్దతిగా, నిబద్ధతతో కొత్త జ్యూరీని ఎంపిక చేసి అన్ని సినిమాలను పునః పరిశీలించి న్యాయబద్ధంగా ఎంపిక చేస్తే, ప్రభుత్వ సదుద్దేశం నెరవేరుతుంది, లేదంటే ఇది చారిత్రక తప్పిదంలా, చెరపలేని మచ్చలా మిగిలిపోతుంది. ఈ సద్విమర్శను పెద్ద మనసుతో అర్థం చేసుకొని అవలంబిస్తే వెచ్చించే ప్రజాధనానికి, ప్రభుత్వ ఉద్దేశానికి ఒక సార్థకత లభిస్తుంది.

# ఇంజినీరింగ్‌లో డిమాండ్ ఉన్న కోర్సులు ఇవే..

భారతదేశంలో ఇంజినీరింగ్ విద్యకై ప్రతి ఏడాది లక్షల మంది విద్యార్థులు ఐఐటీలను, ఎన్ఐటీ లను, ఇతర రాష్ట్ర స్థాయి, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలను లక్ష్యంగా పెట్టుకుని ఎంట్రెన్స్ పరీక్షలు రాస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో, ప్రతి విద్యార్థి మౌలికంగా తనకు తానుగా ఎలాంటి ఇంజినీరింగ్ కోర్సును ఎంచు కోవాలి?" ఏ కాలేజీ నాకు సరైనది? అనేది ఆలోచించుకోవాలి.

గద్దర్ అవార్డ్స్ ఎంపిక పారదర్శకమేనా.. పునః సమీక్ష చేయాల్సిందేనా?

ఇంజినీరింగ్ అంటే కేవలం సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అనే పాత తరహా కోర్సులు మాత్రమే అన్న దశ గడిచిపోయింది. నేటి యుగంలో ఎన్నో కొత్త కోర్సులు తెరపైకి వ చ్చాయి. డిజిటల్ రంగం విస్తరిస్తున్నప్పుడల్లా ఆ రంగానికి అనుగుణంగా కొత్త కొత్త డొమె న్లు తెరపైకి వస్తున్నాయి. కొన్ని ప్రస్తుతానికి, భవిష్యత్తుకు అత్యంత అవసరమైన కోర్సులు..

వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి!

ఏ కోర్సులకు డిమాండ్..

ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ %ూ% ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) సంబంధించిన కోర్సులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలు ఏఐ నిపుణులను భారీగా నియమిస్తున్నాయి. ఇక ప్రపంచం అంతా డేటాతో ముడిపడి నడుస్తుండటంతో డేటా సైన్స్, డేటా అనలిటిక్స్ వంటి కోర్సులకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. నేడు ఇంటర్నెట్ ఆధారిత సేవలు పెరగడంతో హ్యాకింగ్ ముప్పు కూడా పెరుగుతోంది. అందుకే సైబర్ సెక్యూరిటీ ఇంజినీర్లకు భారీ డిమాండ్ ఉంది. సైబర్ సెక్యూరిటీ కోర్సులు, సైబర్ సెక్యూరిటీ కోర్సులకు డిమాండ్ ఉంది. ఇక మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్ కోర్సులు నేడు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. అలాగే బయోటెక్నాలజీ, బయో ఇంజినీరింగ్ కోర్సులకు మంచి ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. కరోనా తర్వాత హెల్త్




టెక్నాలజీకి గణనీయమైన ప్రాముఖ్యత వచ్చింది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ఉన్న ముప్పుల నేపథ్యంలో ఎన్వి రాన్మెంటల్ ఇంజినీరింగ్ కోర్సు కి భవిష్యత్‌లో ప్రాధాన్యత మరింత పెరుగుతుంది.

అవినీతి ఆరోపణలు ఉన్నా.. ఈ అధికారులను బదిలీ చేయరా?

పరిశీలించాల్సినవి..

విద్యార్థులు ఏ కోర్సు చదవాలన్న నిర్ణ యం తీసుకోవడమే కాదు, కాలేజీ ప్రాంగణం ఎంచుకోవడమూ ముఖ్యమైనదే. అందుకే విద్యార్థులు ర్యాంకింగ్స్ ఆధారంగా టాప్ కాలేజీలను ఎంపిక చేసుకోవాలి. ఈ ర్యాంకింగ్స్‌లో ఫ్యాకల్టీ క్వాలిటీ, పరిశోధన, ప్లేస్‌మెంట్లు, విద్యార్థి నిష్పత్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. ఒక కాలేజీకి ఎంత మంది పీహెచ్‌డీ ప్రొఫెసర్లు ఉన్నారు? వారు పరిశోధనల్లో ఎంతగా పాల్గొంటున్నారు? వారిచే నిర్వహించే సదస్సులు, వర్క్ షాపులు వంటి అంశాలు ఎంత ముఖ్యమైనవో తెలుసు కోవాలి. ఇంజినీరింగ్ అంటే కేవలం పాఠ్య పుస్తకాలు కాదు. పరిశోధన చేయగలగటం కూడా ముఖ్యమే.. అందుకే ఆ కాలేజీలో లాబ్స్ ఉన్నాయా? ప్రాజెక్ట్స్ నిర్వహిం చబడుతున్నాయా? లేదా అనేది పరిశీ లించాలి. అలాగే మంచి కంపెనీలతో కాలేజీకి సంబంధాలు ఉన్నాయా? గత సంవత్సరాలలో ఎంత మంది విద్యార్థులు ప్లేస్ అయ్యారు? వారి ప్యాకేజీలు ఎంత? అనేవి అడగాలి. అలాగే స్టార్టప్‌లు, కంపెనీలతో టై అప్స్ ఉన్నాయా? ఇండస్ట్రీ అవసరాల మేరకు విద్యార్థులు సిద్ధమవ్వాలంటే, విద్యాసంస్థలు ఆ పరిశ్రమలతో అనుసంధానంగా ఉండాలి. గెస్ట్ లెక్చర్స్, ప్రాజెక్ట్ మెంటరింగ్, ఆఫ్ క్యాంపస్ ఇంటర్న్‌షిప్స్ వంటివి ఈ లక్షణాలే.. అలాగే అంతర్జాతీయ విద్యా సంస్థలతో మౌలిక ఒప్పందాలు ఉన్న కాలేజీల్లో చదివిన విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాలలో %మీ%, జాయింట్ రీసెర్చ్ పోగ్రాంలు చేయడానికి మంచి అవకాశాలు ఉంటాయి.

విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

మారుతున్న ప్రపంచంలో..

మంచి కాలేజీలో సీటు అంటే మధ్య తరగతి విద్యార్థులకు ఫీజు గణనీయంగా ప్రభావం చూపిస్తుంది. అందుకే స్కాలర్షిప్‌ల గురించి తెలుసుకోవాలి. ప్రభుత్వ స్కీమ్‌లు, ప్రైవేట్ మెరిట్ స్కాలర్షిప్‌లు వంటివి ఉన్నా యేమో తెలుసుకోవాలి. ఉంటే ఆ అవకాశాలను చురు కుగా ఉపయోగించుకోవాలి. ప్రస్తుతం వేగం గా మారుతున్న ప్రపంచంలో, ఒక విద్యార్థి భవిష్యత్తు కేవలం మార్కుల మీద ఆధారపడదు.. అతను ఎలాంటి కోర్సును ఎంచుకున్నా డు? ఎలాంటి వాతావరణంలో విద్యను అభ్యసించాడు? ఇవన్నీ కలిపి ఒక సమగ్ర మానవ వనరుగా ఎదగ డానికి సహాయపడతాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అంశా లపై చురుగ్గా పరిశీలన చేయాలి. ఒకమారు కోర్సు, కాలేజీ ఎంపికైతే, ఆపై పట్టుదల, శ్రమ, విజ్ఞానం అన్నీ కలిస్తే భవిష్యత్తు నిస్సందేహంగా గుణాత్మకంగా మారుతుంది.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం..

# అభివృద్ధి చేసి చూపిస్తాం..!




**హైదరాబాద్, :** భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబు పేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నది జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

## అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయి..



**హైదరాబాద్, :** గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఓన్లీ తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. అయితే, రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే టీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు.

## మురళీ నాయక్ తల్లిదండ్రులకి ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి సవిత!



**అమరావతి,:** భారత్-పాకిస్తాన్ యుద్ధంలో వీర మరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులకి ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని మంత్రి సవిత అందించారు. మురళీ తల్లిదండ్రులకు రూ.50 లక్షల రూపాయల చెక్కు ప్రభుత్వం తరపున అందజేశారు. అంతకుముందు మురళీ నాయక్ చిత్రపటానికి మంత్రి సవిత నివాళి అర్పించారు. మురళీ నాయక్ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మురళీ నాయక్ తల్లిదండ్రులకి చెక్కును అందించిన అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. 'ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.50 లక్షల చెక్, 5 ఎకరాల పొలం, 6 సెంట్ల స్థలం మురళీ నాయక్ తల్లిదండ్రులకు అందజేశాం. వీర జవాన్ మురళీ నాయక్ సమాధిని 14 లక్షలతో నిర్మించాం. మురళీ ఊరి పేరు కూడా మురళీ నాయక్ తండాగా మార్చే ప్రక్రియ చేపట్టాం. విగ్రహం కూడా ఏర్పాటు చేస్తాం. వీర జవాన్ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది' అని మంత్రి సవిత హామీ ఇచ్చారు. మే 8న రాత్రి జరిగిన ఎదురుకాల్పుల్లో జమ్మూకశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండాలో జవాన్‌కు అధికార లాంఛనాలతో ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించింది. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు రూ.50 లక్షల చెక్, 5 ఎకరాల పొలం, 6 సెంట్ల స్థలంను మురళీ తల్లిదండ్రులకు అందజేశారు.

## కుప్పంలో మహిళపై దాడి.. కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం!

చిత్తూరు జిల్లా కుప్పం పురపాలిక పరిధిలోని నారాయణపురంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మహిళను చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని సూచించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశం ఇచ్చారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని సీఎం ఎస్పీ తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఘటనపై జిల్లా ఎస్పీతో సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. నారాయణపురానికి చెందిన తిమ్మరాయప్ప.. అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప వద్ద రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. అప్పుల భారం భరించలేక తిమ్మరాయప్ప ఊరు విడిచిపెట్టి వెళ్లిపోయాడు. తిమ్మరాయప్ప భార్య శిరీష పుట్టిల్లు శాంతిపురం మండలం కెంచనబల్లలో ఉంటూ.. బెంగళూరులో కూలి పనులు చేస్తూ కుమారుడిని పోషిస్తున్నారు. అయితే సోమవారం నారాయణపురం పాఠశాలలో కుమారుడి టీసీ తీసుకునేందుకు వచ్చిన శిరీషను మునికన్నప్ప, అతని భార్య మునెమ్మ, కుమారుడు రాజా, కోడలు జగదీశ్వరి పట్టుకొని.. డబ్బు ఇవ్వాలని వాగ్వాదానికి దిగారు. శిరీషను చెట్టుకు కట్టి దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళను విడిపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# యుద్ధం కాదు... చర్చలే దిక్కు!



ఏ యుద్ధంలోనైనా కనబడే దూకుడే అయిదోరోజుకల్లా ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణలో కనబడుతోంది. ఎవరికెవరూ తీసిపోకుండా క్షిపణులు, బాంబులు యథేచ్ఛగా ప్రయోగిస్తున్నారు. జనావా సాలను గురిచూస్తున్నారు. ప్రత్యర్థుల్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నట్టు ప్రకటించుకుంటున్నారు. ఇజ్రా యెల్ విమానాల బాంబుదాడుల్లో 406 మంది ఇరాన్ పౌరులు మరణించగా, 654 మంది గాయపడ్డారని వాషింగ్టన్‌లోని మానవహక్కుల కార్యకర్తలు ప్రకటించారు. అటు రాజధాని టెల్ అవీవ్‌తో పాటు పలు నగరాలపై ఇరాన్ సాగించిన క్షిపణి దాడులకు ఇజ్రాయెల్‌లో 14 మంది మర ణించగా, 390 మంది గాయపడ్డారని అక్కడి సైన్యం తెలియజేసింది. తొలుత అణుకేంద్రాలపై దాడులు చేశామన్న ఇజ్రాయెల్ రెండోరోజు నుంచి నగరాలూ, పట్టణాలూ లక్ష్యంగా చేసుకుని బాంబులు ప్రయోగిస్తోంది. తయారీరంగ పరిశ్రమలనూ, ఎలక్ట్రానిక్ పరిశ్రమలనూ, పోలీస్ స్టేషన్లనూ, మౌలిక సదుపాయాలనూ ధ్వంసం చేస్తోంది. ఒక్క తెహ్రాన్‌లోనే శని ఆదివారాల్లో 250 లక్ష్యాలను దెబ్బతీశామని చెబుతోంది. దక్షిణ ఇరాన్‌లోని ప్రపంచంలోనే అతి పెద్ద సహజవాయు క్షేత్రాన్ని, తెహ్రాన్ వెలుపల ఒక చమురు డిపోను ఇజ్రాయెల్ సైన్యాలు పేల్చివేశాయి. అణ్వస్త్రాల తయారీకి ఇరాన్ చేరువలో ఉన్నదని, అందుకే దాడులకు దిగామని ఇజ్రాయెల్ ఇస్తున్న సంజాయిషీ బూటకం. వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అది శుద్ధిచేసిన యురే నియం నిల్వలు ఉంచుకున్నా, బాంబు తయారీకి దరిదాపుల్లో లేదని సాక్షాత్తూ అమెరికా ఇంటెలి జెన్స్ చీఫ్ తులసీ గబ్బార్డ్ కొన్ని వారాల క్రితం తెలిపారు. అణు ఒప్పందం గురించి అమెరికా-ఇరాన్‌ల మధ్య చర్చలు సాగుతుండగానే హఠాత్తుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ అణు ఆరోపణ ఎందుకు చేసినట్టు? ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను అడ్డు తప్పించటానికి ఆ దేశంలో రసాయన ఆయుధాలున్నాయని కపట నాటకమాడిన అమెరికా అడుగుజాడల్లో ఇజ్రాయెల్ నడుస్తోంది. ఆ సాకుతో సద్దాంను తప్పించి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్ఠిద్దామని అప్పట్లో అమెరికా, నాటో దేశాలు భావించాయి. కానీ జరిగిందంతా వేరు. రసాయన ఆయుధాల జాడలేదు సరిగదా... ఉగ్రవాదం మరింతగా విజృంభించింది. ఇప్పటికీ ఇరాక్ కుదుట పడలేదు. అఫ్గాన్, లిబియా, యెమెన్, సిరియాలు సైతం అదే దుఃస్థితిలో ఉన్నాయి. ప్రధాని నెతన్యాహూ రెండు లక్ష్యాలతో ఇరాన్‌పై విరుచుకుపడ్డారు. మతాచార్యుడు ఖమేనీ కనుసన్నల్లోని పాలకవ్యవస్థను పడగొట్టి అక్కడ తమకు అనుకూలమైన ప్రభుత్వం ప్రతిష్ఠించటం అందులో ఒకటైతే, రెండోది స్వదేశంలో తాను కోల్పోయిన పరువు తిరిగి పొందటం. అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసినా ఇరాన్‌లో తమకు అనుకూలమైన వారిని ప్రతిష్ఠించటం అసాధ్యం. ఆ రోజులు పోయాయి. 1970వ దశకం వరకూ ఇరాన్‌ను పాలించిన షా రెజాపెహ్లవీ వంటి అమెరికా కీలుబొమ్మ ఆ దేశంలో కొత్తగా పుట్టుకొచ్చే అవకాశం లేదు. ఇరాన్ ప్రతిఘటిస్తున్న తీరు చూస్తే నెతన్యాహూ రెండో లక్ష్యం కూడా నెరవేరే అవకాశం కనబడటం లేదు. పాలస్తీనాలో దిక్కూ మొక్కూలేని నిస్సహాయ పౌరులపై అమెరికా సరఫరా చేసిన మారణా యుధాలతో విరుచుకుపడటం వేరు. ఇప్పుడు ఇరాన్ జోలికి పోవటం వేరు. ఇరాన్ పౌరులకు తమ ప్రభుత్వంపై ఎంతైనా వ్యతిరేకత ఉండొచ్చుగానీ, కొన్ని దశాబ్దాలుగా వారంతా నిత్యం యుద్ధ రంగంలోనే ఉన్నారు. ఇప్పుడంటే సౌదీతో ఒక మేరకు స్నేహసంబంధాలు ఏర్పడ్డాయిగానీ ఆ దేశం కూడా ఇరాన్‌పై కత్తికట్టినదే. గతంలో ఇరాక్‌తో వైరం ఏర్పడినప్పుడు వరసగా పదేళ్లపాటు యుద్ధం సాగించిన దేశం ఇరాన్. ఎంతగా అమెరికా మద్దతున్నా ఈ మాదిరి సుదీర్ఘ యుద్ధాన్ని ఇజ్రాయెల్ ఆర్థికవ్యవస్థ తట్టుకోవటం అసాధ్యం. ఆ మాటకొస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థే అంతటి మహాయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరిట పలు దేశాల్లో నాటో కూటమితో కలిసి సాగించిన యుద్ధాల పర్యవసానంగా ఇప్పటికే అమెరికా నిండా మునిగింది. దాని ప్రస్తుత రుణం 36 లక్షల కోట్ల డాలర్లు. ఆర్థికవ్యవస్థకొచ్చే ఆదాయంలో సింహ భాగం దానిపై వడ్డీలకే ఖర్చవుతోంది. ఇజ్రాయెల్‌కు వత్తాసుగా ఇరాన్‌తో వైరం పెట్టుకుంటే ఆ సుదీర్ఘ పోరు మరో పదిలక్షల కోట్ల డాలర్లను ఆవిరిచేస్తుంది. తాను అధికారంలోకొస్తే 'అనవసర యుద్ధాల' నుంచి అమెరికాను తప్పిస్తానని, ఒక్క సైనికుడు కూడా విదేశీగడ్డపై ఉండే అవసరం రాదని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఊదరగొట్టారు. అందుకే 'ఇజ్రాయెల్ జోలికెళ్తే ఖబడ్దార్' అంటూ ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించటాన్ని స్వపక్షంలో అత్యధికులు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికీ మించిపోయింది లేదు. అణు చర్చలకు సిద్ధమంటోంది ఇరాన్. కాకపోతే ఇజ్రాయెల్ వద్ద పుష్కలంగా అణ్వాయుధాలుండగా... పౌర అవసరాలకు సైతం యురేనియం వాడకాన్ని అను మతించబోమనటం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అంటున్నది. నిజానికి ఒబామా హయాంలో అమెరికా ఆ వెసులుబాటు ఇవ్వటం వల్లనే 2015లో అణు ఒప్పందం సాకారమైంది. క్రితంసారి ఏలుబడిలో ట్రంప్ ఆ ఒప్పందాన్ని కాలరాశారు. ఇజ్రాయెల్ సృష్టించిన ఈ ఊబి నుంచి బయటపడాలంటే ఇప్పటికీ ట్రంప్‌కు ఆ ఒప్పందమే దిక్కు. ఈ నాలుగు రోజుల్లో డాలర్ విలువ పదిశాతం తరిగిపోయింది. ఇరాన్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి సాయపడతామని జర్మనీ విదేశాంగమంత్రి యోహాన్ వాదెఫుల్ ముందుకొచ్చారు. అందుకు సిద్ధపడటమే అమెరికా ముందున్న ఏకైక మార్గం. కాదంటే ఇవాళ పశ్చిమాసియా కావొచ్చుగానీ... రేపు ప్రపంచమే పెను సంక్షోభంలో పడుతుంది. అప్పుడు ఆర్థిక పతనం నుంచి అమెరికాను ఎవరూ కాపాడలేరు.

# గాలిలో దీపాలు



"అంతా కొన్ని సెకన్లలో జరిగిపోయింది. నా చుట్టుపక్కల ఉన్నవారందరూ చనిపోయారు చనిపోతున్నారు. నేనెలా తప్పించుకో గలిగానో తెలియట్లేదు." దేశంలో వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయటపడిన వారి భయంకర అనుభవాలు చెబుతున్న మాటలివి! ఒక ప్రమాదం నుంచి తేరుకోక ముందే మరో ప్రమాదం దేశాన్ని కలవర పెడుతోంది. ఈ ఏడాది ఆరంభం నుంచి చోటుచేసుకున్న ప్రమాదాలన్నీ ఒళ్ళు జలదరింపచేసే భయానక ఘటనలే. ఆ పెనువిషాదాలు గుండెలను నలిపేస్తున్నాయి. మహారాష్ట్ర రైలు ప్రమాదం, మహాకుంభమేళాలో వరుస తొక్కిసలాటలతో ప్రారంభమైన ఈ ఏడాది విషాదాలను నింపుతూనే వుంది. వీటన్నింటికి ప్రధాన కారణం నిర్లక్ష్యమే. గత ప్రమాదాల నుంచి పాఠాలు నేర్వని ప్రభుత్వాలది ప్రయివేటు సంస్థలదీ నిర్లక్ష్యం. కేవలం సంపాదన యావ తప్ప సామాన్యుల ప్రాణాలంటే లెక్కలేనితనం ఈ ప్రమాదాలన్నిం టిలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. 'జాతి ప్రతిష్ఠకు ప్రతీక'గా యాభై ఏండ్ల పాటు విశేష సేవలందించిన ఎయిర్ఇండియా అసమర్థ రాజకీయాలకు బలైంది. ఎయిర్ఇండియాను ప్రయి వేటుకు కట్టబెట్టి ప్రజల ప్రాణాలను గాలిలో దీపాలు చేసింది మోడీ సర్కార్. అసలు ఎయిర్ ఇండియా ప్రమాదంలో అసువులు బాసిన వారి సంఖ్యే ఇప్పటికీ అంతు బట్టడం లేదు. చార్ ధామ్ యాత్ర మార్గంలో ఇటీవల కాలంలో హెలికా ప్టర్ల ప్రమాదాలు, అత్యవసర ల్యాండింగ్ ఘటనలు ఎక్కువగా చోటుచేసు కుంటున్నాయి. నిన్నటికి నిన్న కేదార్‌నాథ్ సమీపంలో హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు విడిచారు. ఈ ఏడాదిలో ఇక్కడే ఇది ఐదో హెలికాప్టర్ ప్రమాదం. అయినా వీటి నుంచి పాఠాలు నేర్వకపోగా.. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. ప్రమాదాలకు గల కారణాలనూ అన్వేషించలేదు. దీని బట్టి ప్రజల ప్రాణాల పట్ల పాలకులకు ఎంత చులకన భావన ఉందో అర్థం చేసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాల్లోనూ ప్రాణాలు విడిచేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. దానికి తోడు విద్యుత్తు సంస్థ నిర్లక్ష్యంతో రోడ్లపై తీగలు కూడా తెగి పడి ప్రాణాలు తీస్తున్నాయి. అత్యవసర సేవల పేరుతో కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా.. రోడ్ కాంగ్రెస్ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిగా రైట్ ఆఫ్ వే తీసుకుంటూ లైన్లను వేసిన ఫలితంగా తరచూ విద్యుత్తు ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయి. ప్రమాదవశాత్తూ ఎక్కడైనా తీగలు తెగిపడితే లైన్లు ట్రిప్పయి సరఫరా ఆగిపోవాలి. కానీ బ్రేకర్లు పనిచేయక విద్యుత్తు ప్రసరిస్తోంది. శనివారం అర్ధరాత్రి రాష్ట్ర రాజధాని నగర నడిరోడ్డుపై 33 కేవీ విద్యుత్తు తీగ తెగి అక్కడే నిద్రిస్తున్న యాచకులపై పడటంతో వారు సజీవ దాహనం అయ్యారు. ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్లలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో భారీ విగ్రహాలను మరో చోటుకు తరలిస్తున్న క్రమంలో విగ్రహానికి 33 కేవీ విద్యుత్తు తీగ తగిలి ఇద్దరు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మరో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. మొన్నటికి మొన్న చార్మినార్ దగ్గర జరిగిన విద్యుత్ ప్రమాదంలో 26 మంది అగ్నికి ఆహుతయ్యారు. ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా విద్యుత్ శాఖ తమకేం పట్టనట్లు వ్యవహరిస్తోంది. తత్ఫలితమే ఈ వరుస ప్రమాదాలు. కుంభమేళాకు వెళ్లకపోతే మానవ జీవితం దండగన్న స్థాయికి ఫోబియాను ప్రజల్లో కేంద్ర ప్రభుత్వం, యోగి సర్కారు కల్పించాయి. గోడీ మీడియాతో పాటు సంఘ్ పరివారం సైతం రెచ్చిపోయింది. వరుస తొక్కిసలాటలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రమాదకర స్థాయికి చేరిన నీటి, గాలి కాలుష్యం ఇలా అన్నింటిని గమనిస్తే ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి లవలేశమాత్రం కూడా బాధ్యత పట్టలేనితనం మన ప్రభుత్వాల్లో స్పష్టమవుతోంది. ఆదివారం బాసరలో గోదావరిలో పుణ్యస్నానాలకు వెళ్లిన ఐదుగురు, ఇంద్రాయణి నదిపై వంతెన కూలిన ఘటనలో ఆరుగురు జలసమాధి అయ్యారు. యాత్రికుల ప్రాణాలను హరించిన అన్ని దుర్ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను నిర్ధారించి శిక్షిస్తేనే భవిష్యత్తులో యాత్రికులకు కాస్తంత భరోసా సిద్ధిస్తుంది. కానీ, ఇలాంటి ఘటనలు జరిగి రోజులు, నెలలు గడుస్తున్నా డబుల్ ఇంజన్ సర్కార్ విచారణ చేపట్టకుండా తంతు ముగిసినట్టుగా చేతులు దులుపుకుంటోంది. ప్రపంచంలోని మొత్తం రోడ్డు ప్రమాదాల్లో 11శాతం మన దగ్గరే చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఏటా సుమారు అయిదు లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే, వాటిలో లక్షన్నర మంది మరణిస్తున్నట్టు ఓ అంచనా. అయినా వీటి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్న సోయి అటు ప్రభుత్వాలకు కానీ, వేలకువేలు ప్రయాణ చార్జీలు వసూళ్లు చేసే ప్రయివేటు సంస్థలకు కాని లేదు. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా ప్రమాదాల తరువాత పరామర్శలకు, పరిహారాల ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. ఈ నిర్లక్ష్యవైఖరిని వీడాలి. "ప్రమాదాలు ఊహిస్తామా, కలగంటామా" అన్న బాధ్యతలేని వాదనలకు తావులేకుండా ప్రమాదాలకు ఆస్కారం లేని రీతిలో అన్ని ఏర్పాట్లు చేసి అడుగడుగునా ప్రజలను కనిపెట్టుకోవాలి.


# పొగాకు రైతుకు మొండిచెయ్యి



పండించిన పొగాకు పంటకు దారుణంగా ధర పతనమై దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను కేంద్ర ప్రభుత్వం దగా చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం వంత పాడుతోంది. రెండు మాసాలుగా రేటు పడక ఖర్చులు సైతం రాక తమను ఆదుకోవాలని రైతులు ఆందోళనపడి రోడ్డెక్కగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ అని, ధరల స్థిరీకరణ నిధి అని మభ్యపెడుతోంది తప్ప ఆచరణ లేదు. సరిగ్గా ఇప్పుడే ఢిల్లీ నుంచి రాష్ట్రానికొచ్చిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రైతులను ఆదుకునే బదులు కంపెనీల వద్ద నిల్వలు పేరుకుపోవడం వలన ధర పతనమైందని చేతులెత్తేసి రైతుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వ కర్కశాన్ని వెల్లడించారు. పైగా పొగాకు సాగును తగ్గించాలని ఉచిత సలహా పడేయడం నష్టాల్లో ఉన్న రైతులను అపహాస్యం చేయడమే. పియూష్ వ్యాఖ్యలను ఖండించి నిరసన తెలిపి రైతాంగ ప్రయోజనాలు పరిరక్షించాల్సిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, మొండిచెయ్యి చూపించినా కేంద్రం సహకరిస్తుందని పేర్కొని లేని సంతోషాన్ని ఒలకబోయడం అభ్యంతరకరం. తాము మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ఖర్చు చేసే రూ.300 కోట్లలో సగ భాగం నిధులు పొగాకు బోర్డు భరించేలా చర్యలు తీసుకోవాలన్న అభ్యర్థనను పియూష్ పట్టించుకోకపోయినా కూటమి ప్రభుత్వంలో ఇసుమంతైనా చలనం లేదు. ఇదేనా 'డబుల్ ఇంజన్' సర్కార్ పనితనం? ఈ ఏడాది రాష్ట్రంలో 3.45 లక్షల ఎకరాల్లో పొగాకు సాగు కాగా అందులో సగానికిపైన హెచ్‌డి (నల్ల బర్లీ) రకమే. ప్రకాశం, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని 450 గ్రామాల్లో సాగైంది. ఇది ప్రభుత్వ లెక్కనే. ఈ తడవ పొగాకు సాగు కొంత పెరిగిన మాట నిజం. అందుకు కారణం కంపెనీలే. ఊరూరా తిరిగి ధర వస్తుందని రైతులను నమ్మబలికాయి. తీరా పంట మార్కెట్‌లోకొచ్చే సమయానికి అమాంతం ధర దిగ్గోశారు. కంపెనీలు రైతులకు బాండ్లు ఇచ్చిన మేరకు కొనాలన్నా కూడా రెండు మూడు నెలలు ఆగాలంటున్నాయి. రైతుల వద్ద కనీసం 7 కోట్ల కిలోల (70 మిలియన్ కిలోలు) పొగాకు నిల్వలున్నాయి. ఒక ఎకరా పొగాకు సాగుకు రైతుకు తక్కువలో తక్కువ రూ.1.20 లక్షలు అవుతోంది. కౌలు రైతులకు మరో 20 వేలు అదనం. పొగాకులో కౌలు సేద్యం బాగా పెరిగింది. క్వింటాకు 12,500 వస్తేనే రైతుకు కాస్తంత ఉపశమనం. లేదంటే నష్టాలే. నాణ్యత పేరిట కంపెనీలు రైతుల వద్ద ధర తగ్గిస్తున్నాయి. ఈ దుర్మార్గమే పొగాకు రైతులను ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి 2 కోట్ల కిలోలు (20 మిలియన్) కొనుగోలు చేస్తామని రెండు మూడు వారాలుగా మాటలు చెప్పడమే తప్ప కార్యరంగంలోకి దిగింది లేదు. మార్క్‌ఫెడ్ వద్ద నిధుల్లేవు. ధరల స్థిరీకరణ నిధి నుంచి ప్రభుత్వం ఇచ్చిందీ లేదు. కొనుగోలు చేసిన పొగాకును నిల్వ చేసేందుకు గోదాములు లేవు. ఈ సమస్యల నడుమ రైతుల నుంచి పొగాకు కొనుగోలు అనుమానమే. మిర్చికి మల్లేనే పొగాకు పరిస్థితీ! వాణిజ్య పంట అయిన పొగాకు వలన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏడాదికి రూ.లక్ష కోట్లకుపైన పన్ను ఆదాయం లభిస్తోంది. కేంద్రం అధీనంలో గల పొగాకు బోర్డు నియంత్రణ పరిమితం. పూర్తి ఆధిపత్యం కార్పొరేట్ కంపెనీలదే. జిపిఐ, ఐటిసి, ఎంఎల్ వంటి కార్పొరేట్ దిగ్గజాలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను శాసిస్తాయన్నది బహిరంగ రహస్యం. సాగు చేయమని రైతులను వాళ్లే ప్రేరేపించి కొనుగోలు చేయకుండా భీష్మించినా ప్రభుత్వాలు ఏమీ చేయలేకపోతున్నాయి. దాసోహం అంటున్నాయి. ఎపి ప్రభుత్వం ఎంతగా ఘీంకరించినా, మంత్రుల కమిటీ వేసి చర్చలు జరిపినా కంపెనీలు ససేమిరా అంటున్నాయి. క్వాలిటీ అని, అంతర్జాతీయంగా ఎగుమతులకు డిమాండ్ తగ్గిందని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నా ప్రభుత్వం కిమ్మనట్లేదు. ఎపి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును కొనిపించాలి. అప్పటి వరకు ఆగకుండా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకోవాలి. అవసరమైన నిధులను కేంద్రం నుంచి రాబట్టాలి. కంపెనీలతో పొగాకును తక్షణం కొనిపించాలి. నల్ల బర్లీ సాగును పొగాకు బోర్డు నియంత్రణ కిందికి తీసుకొచ్చేలా పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, కంపెనీల మెడలు వంచేందుకు రైతులు ఐక్యంగా ఉద్యమించాలి.



## అక్టోబర్ 2 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం



అమరావతి : అక్టోబర్ 2 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధిస్తున్నట్లు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సర్క్యులర్ ఎకానమీ'పై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ఏడాది అక్టోబర్ 2 కల్లా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరంతో పాటు మరో 17 కార్పొరేషన్‌లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా అరికట్టాలని అన్నారు. 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్ల ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబరిచే వారికి 'స్వచ్ఛత' అవార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్ఠ పరిచేలా రెండు నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## సాంకేతిక సమస్యతో నిలిచిన మరో ఎయిరిండియా విమానం



న్యూఢిల్లీ : సాంకేతిక సమస్య కారణంగా అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్లే మరో ఎయిరిండియా విమానం నిలిచిపోయింది. ఇటీవల అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్లే విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రభుత్వ మెడికల్ కాలేజీపై కుప్పకూలిన ఘటన మరువక ముందే మరో విమానాన్ని రద్దు చేయడం గమనార్హం. వివరాల ప్రకారం.. ఎయిరిండియా ఎఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్లాల్సి వుంది. విమానంలో తనిఖీలు నిర్వహిస్తుండగా సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి విమాన సర్వీసును రద్దు చేశారు. అయితే సాంకేతిక సమస్య కారణంగా వార్తలను ఎయిరిండియా తోసిపుచ్చింది. విమానం అందుబాటులో లేకపోవడం వల్లే సర్వీసును రద్దు చేసినట్లు ఎయిరిండియా ప్రతినిధి ఒకరు తెలిపారు. "గగనతల ఆంక్షలు, అదనపు ముందు జాగ్రత్త తనిఖీలు తదితర కారణాలతో ఆ విమానం అందుబాటులో లేదు. దీంతో అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్లే సర్వీసును రద్దు చేశాం. సాంకేతిక సమస్య కారణంగా కాదు " అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తున్నామని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హోటల్ వసతి అందించామని, టికెట్ క్యాన్సిల్ చేసుకోవాలనుకుంటే పూర్తి రీఫండ్ ఇస్తామని పేర్కొన్నారు. అయితే తాను లండన్ వెళ్లాల్సి వుందని, విమాన సర్వీసును రద్దు చేశారని ఓ ప్రయాణికుడు పేర్కొన్నారు. రీఫండ్ గురించి వివరాలు అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 135మంది బాధితుల డిఎన్‌ఎలు గుర్తింపు



అహ్మదాబాద్ : అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా ప్రమాదం జరిగిన ఐదు రోజుల తర్వాత 135మంది బాధితులను డిఎన్ఎ నమూనాల ద్వారా గుర్తించామని అధికారులు మంగళవారం వెల్లడించారు. 101 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించామని అన్నారు. "మంగళవారం ఉదయం వరకు, 135 డిఎన్ఎ నమూనాలను పరీక్షించారు. 101 మృతదేహాలు ఇప్పటికే కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ 101 మృతదేహాల్లో ఐదు విమాన ప్రయాణికులు, సిబ్బంది కాదు " అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ రాకేస్ జోషి మీడియాకు తెలిపారు. 101 మృతదేహాలు గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్ మరియు డయ్యూల్లోని కుటుంబాలకు అప్పగించామని అన్నారు. బాధితులందరి డిఎన్ఎ ప్రొఫైలింగ్ మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయం నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని వైద్యులు పేర్కొన్నారు. ఐదు రోజుల క్రితం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రభుత్వం మెడికల్ కాలేజీ భవనంపై కుప్పకూలిన సంగతి తెలిసిందే. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో బాధితులను గుర్తించేందుకు అధికారులు డిఎన్ఎ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## బెంగళూరు ఎయిర్‌పోర్టులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అడ్డుకున్న పోలీసులు



బెంగళూరు : వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై లిక్కర్ స్కామ్ కేసులో అభియోగాలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మంగళవారం ఉదయం బెంగళూరు నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళుతుండగా, బెంగళూరులోని కెంపెగౌడ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టులో భద్రతా సిబ్బంది ఆయనను ఆపేశారు. ఇప్పటికే ఆయనపై లుకౌట్ నోటీసులు అమల్లో ఉండటంతో చెవిరెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ ఇప్పటికే దర్యాప్తును మరింత ముమ్మరం చేసింది. కేసుతో చెవిరెడ్డికి ఉన్న సంబంధాలపై ఇటీవలే అధికారులు ఆయన గన్‌మెన్ ఏఆర్ మదన్ రెడ్డి ని విచారించింది. అయితే, అనూహ్యంగా ఈరోజు మదన్ రెడ్డి, సిట్ అధికారులపై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రభుత్వానికి సంచలన లేఖ రాశారు. ఆ లేఖలో లిక్కర్ స్కామ్ కేసులో తాము చెప్పినట్టు రాసి.. సంతకం చేయాలని సిట్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. తన కంటే ముందు విచారణకు హాజరైన గిరి కూడా తాము చెప్పినట్లుగా విన్నాడని అధికారులు తనతో అన్నారని తెలిపాడు. అదేవిధంగా విచారణకు తాను యూనిఫాంలో వెళ్లినందుకు తిట్టారని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి లిక్కర్ స్కామ్‌తో సంబంధం ఉందని చెప్పమన్నారని వివరించాడు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనని చెప్పినందుకు తనపై 10 మంది అధికారులు దాడికి దిగారని, ఇకపై ఒంటరిగా సిట్ విచారణకు వెళ్లేది లేదని లేఖలో మదన్ రెడ్డి స్పష్టం చేశారు.

# అంతరించిపోతున్న జాతుల పునరుత్పత్తి

## అరుదైన ప్రాణులకు ఊపిరి

## జూలో 46 ప్రాణులకు జన్మనిచ్చిన వన్యప్రాణులు









ఆరిలోవ: వాతావరణ కాలుష్యం, వేటగాళ్ల ఉచ్చులు, క్రూర మృగాల దాడి, మారుతున్న పర్యావరణ పరిస్థితుల కారణంగా ఎన్నో వన్యప్రాణి జాతులు అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. ఒకప్పుడు సజీవంగా ఉన్న జాతులు నేటి తరానికి టీవీల్లో, పుస్తకాల్లో మాత్రమే కనిపించే పరిస్థితి నెలకొంది. వాటి ఉనికే ప్రశ్నార్థకమవుతున్న ఈ తరుణంలో విశాఖ నగరంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కు ఒక ఆశాకిరణంగా నిలుస్తోంది. అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులకు పునరుత్పత్తి కేంద్రంగా మారి, వాటి వంశాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇక్కడి సంరక్షకుల కృషితో గత ఎనిమిది నెలల్లోనే 12 అంతరించిపోతున్న జాతులకు చెందిన 46 పిల్లలు ఊపిరిపోసుకున్నాయి. వన్యప్రాణి సంరక్షణలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించాయి.

### అరుదైన జీవులకు అభయం

విశాఖ జూ పార్కు ఇప్పుడు కేవలం జంతు ప్రదర్శనశాల మాత్రమే కాదు.. అంతరించిపోతున్న జీవజాతులకు ఒక సురక్షితమైన ఆవాసం, పునరుత్పత్తి కేంద్రం. వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 ప్రకారం షెడ్యూల్-1 జాబితాలోని అనేక జీవులు ఇక్కడ విజయవంతంగా తమ సంతతిని పెంచుకుంటున్నాయి. జింక పిల్లలు, అడవి దున్నలు, అడవి కుక్కల పిల్లలు, నీల్‌గై, రెడ్‌నెక్డ్ వాలబీ, బెంగాల్ ఫాక్స్, ఇండియన్ గ్రే వోల్ఫ్, రింగ్‌టైల్డ్ లెమూర్స్ వంటి జాతులకు చెందిన చిట్టి ప్రాణులు తమ ఎన్‌క్లోజర్లలో తల్లుల వెంట ఉత్సాహంగా తిరుగుతూ సందర్శకులను అలరిస్తున్నాయి. ఈ అద్భుతమైన దృశ్యాలు జూకి వచ్చే వారికి కనువిందు చేయడమే కాకుండా, అంతరించిపోతున్న జాతులను పరిరక్షించడం ఎంత అవసరమో తెలియజేస్తున్నాయి. వెటర్నరీ వైద్యులు, యానిమల్ కీపర్ల నిరంతర పర్యవేక్షణలో ఈ ఘనత సాధ్యమైంది.

### 8 నెలలు.. 46 బుల్లి ప్రాణులు

గడిచిన ఎనిమిది నెలలకాలంలో ఇందిరా గాంధీ జూ పార్కులో 12 రకాల వన్యప్రాణులకు 46 పిల్లలు పుట్టాయి. ఇందులో అడవి కుక్కలు-14, కృష్ణ జింక (రాష్ట్ర జంతువు) -9, చుక్కల జింక-7, కనుజు-5, నీల్ గై-3, బార్కింగ్ డీర్-2, మౌస్ డీర్-1, బెంగాల్ ఫాక్స్-1, ఇండియన్ గ్రే వోల్ఫ్-1, అడవి దున్న (బైసన్)-1, రెడ్-నెక్డ్ వాలబీ-1, రింగ్‌టైల్డ్ లెమూర్-1 ఉన్నాయి.

### అంతరించిపోతున్న జాతుల విశేషాలివి..

ఈ జూలో పునరుత్పత్తి అవుతున్న కొన్ని ముఖ్యమైన అంతరించిపోతున్న జాతులు, వాటి ప్రత్యేకతలు ఇప్పుడు తెలుసుకుందాం.. అడవి కుక్కలు(ఆసియాటిక్ వైల్డ్ డాగ్స్): ఇవి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని షెడ్యూల్-1 కిందకు వస్తాయి. ఇందిరా గాంధీ జూ పార్కులో వీటి పునరుత్పత్తి కేంద్రం ఉంది. వీటి ఎత్తు సుమారు 50 సెం.మీ., శరీరం పొడవు 90 సెం.మీ., తోక పొడవు 40-45 సెం.మీ. ఉంటుంది. కృష్ణ జింక(బ్లాక్‌బక్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంతువుగా గుర్తింపు పొందిన ఈ జింకలు, తమ మెలితిరిగిన కొమ్ములతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. కృష్ణ జింక షెడ్యూల్-1 జాబితాలో ఉంది మూషిక జింక(మౌస్ డీర్): షెడ్యూల్-1 జాబితాలోని ఈ జింక శరీరం పొడవు 50-60 సెం.మీ., బరువు 3-4 కిలోలు ఉంటుంది. ప్రపంచంలోని అతి చిన్న జింక జాతులలో ఇది ఒకటి. చూడటానికి చిన్నగా, సున్నితంగా ఉండే ఈ జీవి కూడా షెడ్యూల్-1 జాబితాలో ఉంది. కనుజు : ఇది కూడా షెడ్యూల్-1 జాబితాలో ఉంది. మగ కనుజులకు చెట్ల కొమ్మల మాదిరిగా ఉండే కొమ్ములు 3.5 అడుగుల పొడవు వరకు పెరుగుతాయి. నీలి ఎద్దు( నీల్‌గై): ఆసియా జింక జాతులలో అతి పెద్దదైన నీల్‌గై షెడ్యూల్-2 జాబితాలో ఉంది. దీని గొంతు భాగం తెల్లగా ఉంటుంది. మగ నీల్‌గైకి 13 సెం.మీ. జుట్టు ఉంటుంది. ఆడవి 200 కిలోలు, మగవి 250 కిలోల వరకు బరువు వరకు పెరుగుతాయి. రెడ్ నెక్డ్ వాలబీ: ఈ జాతి జీవుల పునరుత్పత్తి ఎంతో ఆసక్తికరం. రెడ్‌నెక్డ్ వాలబీ గర్భం దాల్చిన 30 రోజుల్లో పిల్లకు జన్మిస్తుంది. తర్వాత ఆ పిల్ల తల్లి పొట్ట కింద సంచిలో సుమారు 7 నెలల పాటు పెరిగి, తల్లి పాలు తాగుతుంది. 12 నెలల తర్వాత స్వతంత్రంగా జీవించడం మొదలుపెడుతుంది.

### వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు

జూ పార్కులో వన్య ప్రాణుల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇటీవల పునరుత్పత్తి అయిన పలు రకాల జాతుల పిల్లలను ఇక్కడ సంరక్షకులు, జూ వెటర్నరీ వైద్యులు, సిబ్బంది, యానిమల్ కీపర్లు ప్రత్యేక శ్రద్ధతో సంరక్షిస్తున్నారు. అంతరించిపోతున్న జాతుల సంతతి జూలో గణనీయంగా పెరుగుతోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం వీటికి ఎలాంటి హాని కలిగించినా చట్టరీత్యా నేరమవుతుంది.


# 'స్మార్ట్'ఫోన్లకు కట్టుబానిసలవుతున్న యువత

## టచ్‌లో ఉండకండి

## అనారోగ్యాలను 'టచ్'చేసి తెచ్చుకుంటున్నాం

## 'డిజిటల్ డీటాక్స్'తో ఫోన్‌కు దూరమవుదాం

## మనవాళ్లకు, మంచి అలవాట్లకు దగ్గరవుదాం



కర్ణుడి కవచ కుండలాల్లా స్మార్ట్ ఫోన్ ఇప్పుడు మన శరీరంలోనూ ఒక భాగంగా మారిపోయింది. ఫోన్ ఉంటేనే అన్ని అవయవాలూ ఉన్నట్లు! ఫోన్ చూస్తుంటేనే అన్ని అవయవాలూ బాగా పని చేస్తున్నట్లు! నిద్రలోను, మెలకువలోను మన మైండ్ ఫోన్ మీదే. ఫోన్‌కి ఇంతగా 'కట్టు బానిస'అయిపోతే ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్యులు హెచ్చరిస్తున్నా ఫోన్‌ని వదల్లేకపోతున్నాం. అది మన తప్పు కాదు. ఫోనే మనల్ని వదలటం లేదు. మరి దీనికి పరిష్కారం లేదా? లేకనేం, 'డిజిటల్ డీటాక్స్'ఉంది అంటున్నారు వైద్య నిపుణులు, సైకాలజిస్టులు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం, అఖిల భారత గేమింగ్ ఫెడరేషన్‌తో కలిసి బెంగళూరులో 'బియాండ్ స్క్రీన్స్'అనే కార్యక్రమాన్ని చేపట్టింది. డ్రగ్స్‌కి బానిసలు అయినట్టే.. స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల వంటి డిటిజల్ ఉపకరణాలు, ముఖ్యంగా అందులోని సోషల్ మీడియాకు బానిసలైనవారికి కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం. అంతేకాకుండా విద్య, ఉపాధి వంటి అంశాల్లో తాత్కాలిక, దీర్ఘకాలిక పరిష్కారాలూ చూపిస్తారు. మనం డిజిటల్ ఉపకరణాలకు ఎంతగా బానిసలు అయిపోతున్నామో చెప్పేందుకు ఇదో చిన్న ఉదాహరణ మాత్రమే. దీనికి పరిష్కారమే డిజిటల్ డీటాక్స్.

### స్క్రీన్‌పై ఈదులాట తగ్గాలి

ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగామ్, రీల్స్, షార్ట్స్, యూట్యూబ్.. ఈ ప్రపంచంలోకి అడుగుపెడితే ఒక పట్టాన మనల్ని బయటపడనివ్వదు. ఇదో మాయాలోకం. ఫోన్‌లో చార్జింగ్ అయిపోయేంత వరకు స్క్రీన్‌పై ఈదులాట సాగుతూనే ఉంటుంది. తలనొప్పిగా ఉన్నది గమనించం. కళ్లు మసక బారుతున్నదీ పట్టించుకోం. నిస్సత్తువ, నిస్తేజం అన్నవి స్క్రీన్‌ని అన్నేసి గంటలు చూడటం వల్లనే అనీ గుర్తించం. అందుకే 'డిజిటల్ డీటాక్స్'అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు.

### వీకెండ్‌లో 'పీస్ ఆఫ్ మైండ్'

డిజిటల్ డీటాక్స్ అంటే నెమ్మదిగా స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌ని చూసే టైమ్‌ని తగ్గించుకోవటం. తద్వారా అనారోగ్యాల ముప్పునుంచి తప్పించుకోవటం. మన చేతిలో పట్టే ఫోన్‌ని మన మెదడును అప్పగించేసి బానిసలు కాకుండా ఉండటం. మనకు వారాంతంలో ఎలా సెలవో అలాగే గ్యాడ్జెట్లకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలి. వీకెండ్‌లో ముఖ్యమైన పనులు తక్కువగా ఉంటాయి డిజిటల్ డీటాక్స్ మొదటి దశకు ఈ రోజులు అనుకూలంగా ఉంటాయి.

### డిజిటల్ డీటాక్స్ కూడా సాధనే

డిజిటల్ డిటాక్స్‌లో భాగంగా ముందుగా డిజిటల్ ఉపకరణాలను దూరంగా పెట్టాలి. అత్యవసరమైతే తప్ప వాటి జోలికి పోకూడదు. నిజానికిది అంత సులభమైన సాధన కాదు. ప్రారంభంలో ఏమీ తోచదు. ఎందుకంటే అలవాటైపోయిన ప్రాణం కదా. ఒంటరిగా ఉన్నట్లనిపిస్తుంది. నోటిఫికేషన్‌లు ఏమైనా వచ్చి ఉంటాయా అన్న ఆసక్తి, ఆందోళన మనసును పీకుతుంటుంది. స్థిమితంగా ఉండలేం. ప్రపంచంలో జరిగే అతి ముఖ్యమైన సంఘటనలు మిస్ అవుతున్నామన్నంత ఆరాటం ఉంటుంది. కానీ, ఏమీ ఫర్వాలేదు. అలవాటు అయ్యాక మాత్రం తేలిగ్గా చేయగలుగుతాం. ఫోన్‌ని స్విచాఫ్ చెయ్యక్కర్లేదు. ఫోన్ మీద నుంచి మనసును స్విచాఫ్ చేసుకుంటే చాలు.

### పక్కా ప్లానింగ్‌తో..

అలాగే డీటాక్సింగ్ సమయంలో మనం చేయవలసిన పనులు ముందే అనుకుంటే మనసు ఫోన్ మీదకు మళ్లదు. ఉదయం పూట ఖాళీ దొరికితే జిమ్‌కు వెళ్లొచ్చు. పార్కులో రోజూ ఫోన్ లేకుండా రన్నింగ్, వ్యాయామం, యోగా వంటివి ఒక్కరైనా, నలుగురితో కలిసైనా చేయండి. స్నానం చేశాక మీకు నచ్చిన ఆలయానికి వెళ్లండి. ఇంటి పనుల్లో మీ శ్రీమతికి, కుటుంబ సభ్యులకు సాయం చేయండి. కొత్తకొత్త రకాల మొక్కలను పెంచండి. మీ స్నేహితులకు ఫోన్ చేసి గెట్ టుగెదర్ ఏర్పాటుచేసుకోవచ్చు. కానీ, అందరూ ఫోన్లు పక్కన పెట్టేయాలన్న కండిషన్ పెట్టుకోండి. మంచి పుస్తకం చదవండి. ఆన్‌లైన్లో కాదు.. కొని, చదవండి. లేదంటే ఎవరి దగ్గర నుంచైనా తీసుకుని చదవండి. ధ్యానం అలవాటు చేసుకోండి. మీకు బాగా దగ్గరివాళ్లు లేదా మనసుకు నచ్చిన వాళ్లతో రెస్టారెంటుకు భోజనానికో, పార్కుకో, షాపింగుకో వెళ్లండి. స్నేహితులూ, పిల్లలతో కలిసి క్రికెట్ లాంటి ఆటలు ఆడండి. కనీసం ఏడాదికి ఒకసారి.. ఒక అనాథాశ్రమం లేదా వృద్ధాశ్రమంలో ఒక రోజు పూర్తిగా గడపండి. మనసుంటే మార్గం ఉంటుంది. ఇలాంటి జాబితాను ఎవరికి వారు వారి ఇష్టాయిష్టాలకు అనుగుణంగా తయారుచేసుకోవచ్చు.

### డిజిటల్ డిటాక్స్ ప్రయోజనాలు

మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఉత్తేజాన్ని పుంజుకుంటుంది. మైండ్‌లోంచి పెద్ద లోడ్ ఏదో దిగినట్లు అనిపిస్తుంది. సోషల్ మీడియా తెచ్చిపెట్టే ఆదుర్దా, ఆందోళన, అసహనం అన్నీ మాయం అవుతాయి. మెదడుకు పని చెప్పడం వల్ల జ్ఞాపక శక్తి పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో గడపటం ఎంత ఉల్లాసంగా ఉంటుందో గ్రహిస్తాం. రోజూ వందల కొద్దీ సోషల్ మీడియా పోస్టులు, వీడియోల వంటివి చూడటం వల్ల మన మెదడు ఒక విషయం మీద ఫోకస్ చేయలేదు. అదే అన్నీ ఆపేస్తే.. మన ఆరోగ్యం, భవిష్యత్తు, మనకు కావాల్సిన వారి గురించి ఆలోచించడం.. ఇలాంటి విషయాలమీద శ్రద్ధ పెట్టవచ్చు

### మన పెద్దలే గురువులు

నిజానికి డిజిటల్ డీటాక్స్ ఎలా చేయాలో ఇంట్లో అమ్మమ్మలు, తాతయ్యలు, పెద్దనాన్నలు లాంటి పెద్దవాళ్లను ఎవరిని అడిగినా చెప్తారు. ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగిపోయినా వాళ్లకు అనవసరం. వాళ్లు చేయాల్సిన పనులు శ్రద్ధగా, కచ్చితంగా చేసేవాళ్లు. కుటుంబ సంబంధాలు చక్కగా నెరిపేవాళ్లు. బంధువుల కుటుంబాల్లో జరిగే అన్ని కార్యక్రమాలకూ హాజరయ్యేవారు. అక్కడ అందరితోనూ కలిసి మాట్లాడేవారు. ఇప్పటిలా.. నలుగురూ కలిసినా ఒక్కొక్కరూ ఒక్కో ఫోను పట్టుకుని.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉండేవారు కాదు. అలాంటి వాళ్లు లేరు అంటారా.. అయితే మీకు మళ్లీ ఫోన్‌లోని డిజిటల్ డీటాక్స్ యాప్‌లే శరణ్యం.

అవి : డిజిటల్ డీటాక్స్ డ్రాగన్స్, ఆఫ్‌టైమ్, ఆఫ్‌స్క్రీన్, హెడ్‌స్పేస్, యాప్‌డీటాక్స్.

### పర్వదినాల్లో జైనులు...

మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాల్లోని జైనులు.. 'పర్యూషణ్ పర్వ్'అనే ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా డిజిటల్ డిటాక్స్ చేపడుతున్నారు. కొందరు పూర్తిగా ఫోన్లు స్విచాఫ్ చేస్తే.. మరికొందరు ఆ రోజంతా వాట్సాప్ వాడకుండా ఉంటున్నారు. అహ్మదాబాద్‌లోని జైనులు మరో అడుగు ముందుకేసి, ఒక పోటీ కూడా పెట్టారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు.. స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ఏవీ వాడకూడదని నిబంధన పెట్టారు. దీనికి ట్యాగ్‌లైన్..'మొబైల్ ఫోన్ ఒక మంచి సేవకుడు. అదే సమయంలో ప్రమాదకరమైన గురువు కూడా'. 50 రోజులపాటు ఇలా డిజిటల్ డిటాక్స్ చేసి విజేతలుగా నిలిచిన 10 మందికి ఝూర?ండ్‌లోని వారి పవిత్ర క్షేత్రానికి ఉచిత తీర్థయాత్ర ఆఫర్ ఇచ్చారు.


# సుదూర విశ్వంలో బుల్లి గెలాక్సీలు

## జేమ్స్ వెబ్ కంటికి చిక్కాయి

## 1,300 కోట్ల ఏళ్ల నాటివి

## వాటివల్లే పారదర్శక విశ్వం

## అలా మన ఉనికికి కారణమయ్యాయి



అవడానికి అవి చిట్టి పొట్టి గెలాక్సీలే. కానీ వాస్తవానికి మహా గట్టి గెలాక్సీలు. అటూ ఇటుగా ఈ అనంత విశ్వంతో పాటే పురుడు పోసుకున్నాయి. విశ్వం 1,380 కోట్ల ఏళ్ల కింద ఉనికిలోకి వచ్చిందన్నది సైంటిస్టుల మాట. ఈ బుల్లి నక్షత్ర మండలాల వయసు ఏకంగా 1,300 కోట్ల ఏళ్లు! వీటి నుంచి అనూహ్యమైన ఆకుపచ్చని కాంతి అపార పరిమాణంలో వెలువడుతోంది. వెయ్యి కోట్ల పై చిలుకు ఏళ్ల కింద ఎటు చూసినా చిక్కనిబూర్ మాదిరిగా కమ్ముకుని, కన్ను పొడుచుకున్నా ఏమీ కనిపించని విశ్వాన్ని పారదర్శకంగా, ఇప్పుడు మనం చూస్తున్న విధంగా మార్చింది ఆ కాంతేనట. ఆ లెక్కన మన ఆవిర్భావం కూడా దాని పుణ్యమేనని సైంటిస్టులు తేల్చారు. అంతటి కీలకమైన కాంతికి ఉద్గమ స్థానమైన బుల్లి గెలాక్సీలను జేమ్స్ వెబ్ టెలిస్కోప్ తాజాగా తన బ్రహ్మాండమైన కెమెరా కంటితో బంధించింది. అంతరిక్ష శాస్త్రవేత్తలు వాటిని ముద్దుగా రెడ్ షిఫ్ట్%-%7 అని పిలుచుకుంటున్నారు.

### డజన్లకొద్దీ...

ఈ బుల్లి గెలాక్సీలు డజన్లకొద్దీ ఉన్నట్టు జేమ్స్ వెబ్ తేల్చింది. వైశ్విక పునరయానీకరణగా పిలిచే తొలి దశలో వీటి పాత్ర కీలకంగా నిలిచింది. అప్పట్లో విశ్వమంతటా తటస్థ హైడ్రోజన్ వాయువుతో నిండి ఉండేది. దాంతో సర్వత్రా సన్నని పొగమంచు మాదిరి పొర కమ్ముకుని ఉండేది. తొలి 100 కోట్ల ఏళ్లూ ఇదే పరిస్థితి. అలాంటి విశ్వం నేడున్న రూపురేఖలు సంతరించుకుందంటే ఈ గెలాక్సీల్లో నాడు జరిగిన స్టార్ బరస్ట్ వల్లే! అంటే తారల ఆవిర్భావానికి కారణమైన పెను పేలుళ్లు. ఆ క్రమంలో ఈ గెలాక్సీల నుంచి వెలువడ్డ శక్తిమంతమైన పరారుణ రేడియో ధార్మికత హైడ్రోజన్ అణువుల్లోని ఎలక్ట్రాన్లను విడదీసి ఆ వాయువును అయానీకరించింది. గెలాక్సీల్లో నుంచి నేటికీ వెలువడుతున్న ఆ ఆకుపచ్చని ఉద్గారాలను జేమ్స్ వెబ్ సాయంతో పరిశోధకులు గుర్తించారు. గెలాక్సీల సమూహాన్ని అబెల్ 2744గా పిలుస్తున్నారు. దీని తాలూకు అపరిమితమైన గురు త్వాకర్షణ ఒక సహజ పట్టకంగా జేమ్స్ వెబ్‌కు సాయపడింది. విశ్వాన్ని జేమ్స్ వెబ్ తాలూకు నియర్ ఇన్ఫ్రా రెడ్ కెమెరా (ఎన్‌ఐఆర్ కామ్), ఇన్ఫ్రా రెడ్ స్పెక్ట్రో గ్రాఫ్ (ఎన్‌ఐఆర్ స్పెక్) లెన్స్ ఏకంగా మరో 400 కోట్ల ఏళ్లు వెనక్కు చూడగలిగాయి. అలా ఈ బుల్లి గెలాక్సీల ఉనికి తొలిసారి బయటపడింది. ఇవి మన పాలపుంత కన్నా ఏకంగా 2 లక్షల రెట్లు చిన్నవి కావడం విశేషం. అయినా మొత్తం విశ్వం అయానీకరణ చెందేందుకు అవసరమైనంత